కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 22, జూలై 2025 16 పేజీలు


## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ



కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జిల్లాలో మొత్తం 14 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీ

16వ పేజీలో...

# ఇంత నిర్లక్ష్యమా?

# అంతా నా ఇష్టం

### విద్యా శాఖకు వింత వ్యాధి..




**డిఇఓపై అవినీతి ఆరోపణలునప్పటికీ కానరాని చర్యలు**

**అనుమతులు లేని పాఠశాలలకు విద్యా శాఖ అధికారుల అండదండలు**

**మామూళ్ల మత్తులో విద్య శాఖ అధికారులు**

**పట్టించుకోని జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త : పెద్దపల్లి జిల్లా కేంద్రం కావడంతో వీధికొక ప్రైవేట్ పాఠశాల ఏర్పడిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఒక స్కూల్ స్థాపించాలంటే పిల్లల చదువుతో పాటు మానసిక ప్రశాంతత, శారీరక దారుఢ్యం కోసం ప్లే గ్రౌండ్ ఉండాలి. చక్కని క్లాస్ రూములు, స్కూల్ పరిసరాలు గ్రీనర్‌తో ఉండే విధంగా చూడాలి. కానీ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇరుకు సందుల్లో వీధికొక పాఠశాలను ఏర్పాటు చేసి విచ్చలవిడిగా ధనార్జనే ధ్యేయంగా పేద, మధ్య తరగతి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నారు. కేజీ నుండి మొదలుకొని హైస్కూల్ చదివే విద్యార్థుల వరకు ఎల్‌కేజీ క్లాస్‌కు 25 నుండి 30 వేల వరకు వసూలు చేస్తున్నారు.

## జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ..

- భారీ వర్షాల వల్ల ఏ ప్రమాదం జరగకుండా చూడాలి..
- పిడుగుపాటు వల్ల మానవ, పశువు ప్రాణ నష్టం కల్గకుండా చర్యలు..
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు..
- ఎరువుల డీలర్ల దగ్గర ఉన్న స్టాక్ వివరాలు నమోదు చేయాలి..
- నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ..
- పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు
- వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ రేషన్ కార్డుల పంపిణీ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్

2వ పేజీలో..






# జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ..



భారీ వర్షాల వల్ల ఏ ప్రమాదం జరగకుండా చూడాలి..
పిడుగుపాటు వల్ల మానవ, పశువు ప్రాణ నష్టం కల్గకుండా చర్యలు..
సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు..
ఎరువుల డీలర్ల దగ్గర ఉన్న స్టాక్ వివరాలు నోటీస్ బోర్డు పై నమోదు చేయాలి..
నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ..
వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు
వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ
రేషన్ కార్డుల పంపిణీ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి , వాకాటి శ్రీహరి, సీతక్క, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత ఏడాది ఖమ్మం జిల్లాలో మూడు గంటల వ్యవధిలో 39 సెంటీ మీటర్ల భారీ వర్షం పడిందని, ప్రస్తుతం కూడా అటువంటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ కలెక్టర్ లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సాగు పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం, నీటిపారుదల శాఖ ద్వారా రైతులకు సాగునీరు విడుదల పై కలెక్టర్ దృష్టి సారించాలని అన్నారు. జూలై 21 వరకు మన రాష్ట్రంలో దాదాపు 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని, గత 3 రోజులు గా వర్షాలు ఎక్కువ కురుస్తున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణాలు సంభవిస్తున్నాయని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షాలు వచ్చినప్పుడు చెట్ల కింద స్తంభాల దగ్గర ఉండకుండా చూడాలని అన్నారు. పిడుగు పాటుతో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని, దీనికోసం పోలీసు అధికారులు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వర్షాకాలంలో వచ్చే అంటూ రోగాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యంగా ఐటీడీఏ గిరిజన ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని అన్నారు. నీటి నిల్వ లేకుండా చూడాలని, ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే అక్కడ ఆయిల్ బాల్స్ వంటివి స్థానిక సంస్థల ద్వారా వేయాలని అన్నారు. డ్రైయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా పరిధిలో ఉన్న ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహించాలని, ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసి పనితీరు పర్యవేక్షించాలని అన్నారు. అత్యవసర సమయంలో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు నిధులు కూడా అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మన ప్రాజెక్టులలో నీరు నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత సంవత్సరం మన రాష్ట్రంలో దేశంలోనే అత్యధికంగా రెండు కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వారి ఉత్పత్తి చేశామని అన్నారు. గోదావరి బేసిన్‌లో ప్రాజెక్టులలో నీరు తక్కువగా ఉందని, ఇక్కడ నీరు వృధాగా పోకుండా ప్రాజెక్టులలో ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల స్టాక్ ఎంత అందుబాటులో ఉందో కలెక్టర్ రెగ్యులర్ గా ప్రకటనలు విడుదల చేయాలని, ప్రతి ఎరువుల షాప్ వద్ద స్టాక్ వివరాలు నోటీసు బోర్డులు పెట్టాలని, ఇద్దరూ పోలీస్ అధికారులను నియంత్రణకు పెట్టాలని అన్నారు. ఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలను గట్టిగా తిప్పి కొట్టాలని సీఎం పేర్కొన్నారు. రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతులు ముందస్తుగా ఎరువుల స్టాక్ పెట్టుకోకుండా అవగాహన కలిగించాలని అన్నారు.20 నుంచి 25 శాతం ఎరువులు వ్యవసాయ అవసరాల కోసం కాకుండా ఇతర అంశాలకు, డీజిల్ వాహనాలలో పొగ తగ్గించేందుకు సబ్సిడీ ఎరువులు వినియోగిస్తున్నట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారని సీఎం అన్నారు.

రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటూ సబ్సిడీ ఎరువులు దారి మళ్ళించకుండా చూడాలని అన్నారు.వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అంశాలకు యూరియా వినియోగిస్తే కఠినంగా వ్యవహరించాలని క్రిమినల్ కేసుల నమోదు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఎరువుల అంశంలో ఫిర్యాదులను నమోదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ జిల్లాలలో ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా దాదాపు 7 లక్షల రేషన్ కార్డులను, 31 లక్షల లబ్ధిదారులతో మంజూరు చేసామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 96 లక్షల 96 వేల రేషన్ కార్డులు ఉన్నాయని, 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులు రేషన్ కార్డు ఉపయోగిస్తున్నారని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఉన్నప్పుడు ప్రజలు ఎక్కువ పట్టించుకోలేదని బ్లాక్ మార్కెట్లో పోయేదని, ప్రస్తుతం సన్న బియ్యం సరఫరా చేయడంతో చాలా డిమాండ్ వచ్చిందని, ప్రజలు తప్పనిసరిగా రేషన్ తీసుకుంటున్నారని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, వీటిలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్ పాల్గొనేలా చూడాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఒక చోట ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ఒక చోట పాల్గొనేలా కలెక్టర్ కోఆర్డినేట్ చేసుకోవాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్డిఓ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ కిందిస్థాయి సిబ్బంది అధికారులు ప్రజలను కలెక్టర్ అప్రమత్తం చేయాలని అన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

**పెగడపల్లి, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ ఇవ్వని రేషన్ కార్డులను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయంగా మంజూరు చేస్తుందని.,రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నామన్నారు. మహిళల ప్రయాణాన్ని సురక్షితంగా, ఆర్థికంగా మద్దతివ్వడానికే ఉచిత బస్సు సౌకర్యాన్ని, రైతుల కోసం రైతు బంధు.,సాగుపై పెట్టుబడులు పెరగడానికి ఇది ఎంతో ఉపయోగపడుతోందన్నారు. కౌలు రైతులకు కూడా మద్దతుగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతులపై ఉన్న పాత రుణాలను మాఫీ చేసి రైతుల భాద్యతను తగ్గించామని పేర్కొన్నారు. మద్దులపల్లి లో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు పురుషోత్తం అనిల్ గౌడ్ మాతృమూర్తి కొన్ని రోజుల క్రితం మృతిచెందగా అనిల్ గౌడ్ పరామర్శించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ రవీందర్, నాయకులు తాటిపర్తి శోభారాణి, కర్ర భాస్కర్ రెడ్డి, ఓరగల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు, కడారి తిరుపతి, చాట్ల విజయభాస్కర్, పూసాల తిరుపతి, సింగసాని స్వామి విజయలక్ష్మి ్ర, సత్తిరెడ్డి, చెట్ల కిషన్, ఇస్లావత్ రవి నాయక్, దీకొండ మహేందర్, కుంచె రాజేందర్ , స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఇంత నిర్లక్ష్యమా..
# అంత నా ఇష్టం...

## విద్యా శాఖకు వింత వ్యాధి..

డిఇఓపై అవినీతి ఆరోపణలునప్పటికీ కానరాని చర్యలు
అనుమతులు లేని పాఠశాలలకు విద్యా శాఖ అధికారుల అండదండలు .. మామూళ్ల మత్తులో విద్య శాఖ అధికారులు
పట్టించుకోని జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి జిల్లా కేంద్రం కావడంతో వీధికొక ప్రైవేట్ పాఠశాల ఏర్పడిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఒక స్కూల్ స్థాపించాలంటే పిల్లల చదువుతోపాటు మానసిక ప్రశాంతత, శారీరక దారుఢ్యం కోసం ప్లే గ్రౌండ్ ఉండాలి. చక్కని క్లాస్ రూములు, స్కూల్ పరిసరాలు గ్రీనర్‌తో ఉండే విధంగా చూడాలి. కానీ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇరుకు సందుల్లో వీధికొక పాఠశాలను ఏర్పాటు చేసి విచ్చలవిడిగా ధనార్జనే ధ్యేయంగా పేద, మధ్య తరగతి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నారు. కేజీ నుండి మొదలుకొని హైస్కూల్ చదివే విద్యార్థుల వరకు ఎల్‌కేజీ క్లాస్‌కు 25 నుండి 30 వేల వరకు వసూలు చేస్తున్నారు. టెన్త్ క్లాస్ చదివే విద్యార్థులకు ఒక్కో విద్యార్థి నుండి 50 నుంచి 60 వేల వరకు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా అడ్మిషన్ ఫీజు 1000 నుంచి 2000 వరకు వసూలు చేస్తున్నారు. వీటితోపాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫారం, టై, బెల్ట్, షూస్‌లకు ఎల్‌కేజీ చదివే ఒక్కో విద్యార్థి నుండి సుమారుగా 10 వేల రూపాయల అదనంగా ఖర్చు అవుతున్నాయి. సంవత్సరానికి ఒక్కో విద్యార్థికి 70 వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ప్రైవేట్ పాఠశాలల వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతుంది. ఈ విద్యా సంవత్సరం జిల్లా కేంద్రంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేనప్పటికీ జిల్లా కేంద్రంలోని స్థానిక అమర్‌నగర్ వద్ద బహుళ అంతస్తులో లక్ష య స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారు. పాఠశాలకు ఎలాంటి ఎలాంటి ప్లేగ్రౌండ్ లేనప్పటికీ స్కూల్ యాజమాన్యం రాజకీయ, ప్రభుత్వ అధికారుల అండదండలతో కార్పొరేట్ స్థాయిలో లక్షల రూపాయలు దండుకుంటున్నారు. అయితే ప్రభుత్వ అనుమతులు లేకుండా, నియమ, నిబంధనలను ఉల్లంఘించిన ఏర్పాటు చేసిన పాఠశాలలను మూసివేయాలని పలు విద్యార్థి సంఘాల జిల్లా కేంద్రంలో ఎన్నో నిరసన కార్యక్రమాలు, కలెక్టరేట్ ముట్టడి ధర్నాలు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోయింది. అంతేగాకుండా జిల్లా కలెక్టర్‌కు, విద్యాశాఖ అధికారులకు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ నిమ్మకునీరెత్తినట్లు జిల్లా విద్యాశాఖాధికారిని పని తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారిని గత 4 సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహిస్తుండటంతో అవినీతి జరుగుతుందని, ఆమెను బదిలీ చేయాలని ఓ వైపు విద్యార్థి సంఘాలు కలెక్టరేట్ ముట్టడి, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించినప్పటికీ జిల్లా విద్యాశాఖకారినిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ విద్యాశాఖాధికారిని చేసిన అవినీతిపై విచారణ చేపట్టి, తక్షణమే ట్రాన్స్‌ఫర్ చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అనుమతులు లేని, నియమ నిబంధనలు పాటించని, విచ్చల విడిగా అధిక మొత్తంలో ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఫీజులకు సంబంధించి నోటీసు బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.





## ఇద్దరికీ చూపులు ప్రసాదించిన నేత్రదాత ఐలు శ్రీనివాస్.

ఓదెల ప్రభాతవార్త.



ఓదెల గ్రామస్తులైన అయిన ఐలు శ్రీనివాస్ తండ్రి రాజేశం ఆదివారం గడ్డి మందు తాగడంతో చికిత్స పొందుతూ వరంగల్ యం.జి.యం ఆస్పత్రిలో మరణించగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి నేత్రదానం పై అవగాహన కల్పించడంతో కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు ఎల్ వి పి టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపినారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య కళావతి, కుమారులు రవితేజ,ఆకాశ్ లకు , సహకరించిన నాగపురి పైడిరాజు కు ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్ , ఓదెల మండల అధ్యక్షుడు కొండ్ర వేణు.మేరుగు సారంగం,క్యాతం మల్లేశం. ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, అల్లం సతీష్. క్యాతం.వెంకటేశ్వర్లు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలు పట్టణంలోని జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు రావు ఆదేశాల మేరకు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కేక్ కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిపిరెడ్డి అంజిరెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నాయిని సురేష్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యామ రాజయ్య, కామారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మోత్కూర్ రాధిక, వార్డు ఇన్చార్జులు రాజగోపాల్,బుర్ర మహేందర్,జాకీర్,కరిపెల్లి అజయ్ రెడ్డి,కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఆకుల రాము,చేపూరి రాము,దొంతుల వెంకటేష్,కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ౖబంజారా సేవా సంఘ్ అధ్యక్ష కార్యదర్శులుగా రమేష్, నాందేవ్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ (ఏ ఐ బి యస్ యస్) మండల సమావేశం సోమవారం మండల కేంద్రంలోని ధర్మార స్వామి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు సమావ్నేశను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బంజరాలకు పది శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతి ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా వెనుక పడ్డారని వారిని చైతన్యం చేయాలని కోరారు. నూతన ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులుగా మాలోత్ రమేష్ నాయక్ (ఎర్రాపూర్ తండా) ప్రధాన కార్యదర్శిగా భూక్యా నాందేవ్ నాయక్ (తిమ్మాపూర్) లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన మండల కార్యవర్గ సభ్యులను నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్, ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, విజయ్ నాయక్, జిల్లా నాయకులు భానోత్ రవినాయక్, మాలోత్ ప్రశాంత్ నాయక్, భూక్యా సురేష్ నాయక్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గోవాలో జరిగే బీసీ మహాసభకు తరలిరావాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఆగస్టు 7న గోవాలో జరిగే జాతీయ బీసీ మహాసభ కు రాష్ట్రం నుంచి బీసీలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఒరుగంటి భార్గవరామ్ పిలుపునిచ్చారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లను తగ్గించిన పార్టీలను పాతాల లోకానికి తొక్కేయాలన్నారు.రానున్న కాలమంతా బిసిలదేనని 2028లో తెలంగాణలో బిసి ముఖ్యమంత్రి అవుతారన్నారు.1990 లో ప్రధాని విపి సింగ్ బీసీలకు రాజ్యాధికారం కల్పించాలన్న సదుద్దేశంతో మండల కమిషన్ ఏర్పాటు చేసి బీసీల ఆరాధ్యుడుగా కొనసాగుతున్నాడన్నారు. ప్రతి ఒక్కరు వారి సేవలను గుర్తించి వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక సీట్లలో బిసి లను గెలిపించుకుని బీసీల సత్తా చాటాలన్నారు. బీసీలకు ద్రోహం చేసిన పార్టీలను పాతాళలోకాన్ని పాతిపెట్టి బీసీలకు అవకాశం కల్పించిన పార్టీలకే పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు ఒరుగంటి పెద్దిరాజు, మండల అధ్యక్షులు బంగుడపు తిరుపతి, కాళ్ల రాజయ్య, ఎల్లవేని గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త



వేరువేరు కారణాలతో మరణించిన ఇరువురు కుటుంబ సభ్యులను రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం పరామర్శించారు.దమ్మన్నపేట గ్రామానికి చెందిన దూడ శైలజ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు సాయం అందించారు. అలాగే దోనూర్ గ్రామా నికి చెందిన గొల్లెన రవి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం ప్రకటించారు. అనంతరం రూ.5 వేలు సాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, సంగ నర్సింహులు , రంగు అశోక్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో భారీ వర్షంతో జలమయమైన వీదులు

*నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త*

ఇంతకాలం నర్సంపేట డివిజన్‌లో భారీ వర్షం కురియక పోవడం వల్ల ఉక్కపోతతో అటు ప్రజలు పంటలు ఎండిపోతూ ఇటు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని వీదులన్ని జలమయమయ్యాయి. పట్టణంలోని 15వ వార్డు సోల్తి సారయ్య వీది, అదేవిధంగా 20వ వార్డుతో పాటు మాదన్నపేట రోడ్డు, పాఖాలరోడ్డు సెంటర్, జలమయమయ్యాయి. సైడు కాల్వలు అస్థవ్యస్థంగా ఉండటంతో వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇదిలా ఉంటే పదో వార్డులో నగర పంచాయతీ పక్కన ఉన్న గల్లీలో ఇండ్లలోని నీరు వెళ్లడంతో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి పదో డివిజన్ ఇంచార్జి మోటం రవికుమార్, నగర పంచాయతీ సిబ్బందితో జెసిబి తెప్పించి నీటిని బయటకు పంపారు. ఈ ఖరీఫ్‌లో భారీ వర్షం ఇదే అయినందున రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

## పిడుగు పాటుకు 30 గొర్రెలు మృతి

### ◆త్రూటీలో తప్పించుకున్న గొర్రెల కాపరి

మంథని రూరల్ ప్రభాతవార్త



మంథని మండలం చిల్లపల్లి గ్రామానికి చెందిన పుట్ట పోచ య్యకు చెందిన 30 గొర్రెలు సోమ వారం పిడుగు పాటు తో చనిపో యాయి. సోమవారం గొర్రె లను మేపుకుంటూ గోదావరి తీరంలో ఉండగా ఒకసారిగా పిడుగుపాటు కు పై గొర్రెలు 30 గొర్రెలు అక్కడికక్కడే చనిపో యాయి. పక్కనే ఉన్న గొర్రెల కాపరి పుట్ట పోచయ్య తృటిలో పిడుగు పాటు నుండి బయట పడ్డారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

### కేసు నమోదు చేసిన పోలీసులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామానికి చెందిన ఇనుగుర్తి కాంతం 45 సంవత్సరాలు అను వ్యక్తి ఆరోగ్యం బాగాలేక తాగుడుకు బానిసై ఒంటరితనంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం రోజున ఉదయం 9:30 గంటలకు ఉరివేసుకొని మరణించాడని తన తల్లి ఇనుగుర్తి మణెమ్మ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినారు

## పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండల కేంద్రానికి చెందిన ఆయిలు శ్రీనివాస్ తండ్రి రాజేశం 48 సంవత్సరాలు ఓదెల గ్రామస్తుడు ఐలు శ్రీనివాస్ కు తీవ్రమైన చేదు పేగులో నొప్పి భరించలేక నిన్న 20 జూలై 2025 ఉదయం 10 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఏదో క్రిమిసంహారక గడ్డి మందు తాగడంతో కుటుంబ సభ్యులు గమనించి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి చికిత్స గురించి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించినాడని మృతుడి కుమారుడు రవితేజ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ కిషన్ కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు.

## నర్సంపేట నుండి అరుణాచలంకు సూపర్ లగ్జరి బస్సులను ప్రారంభించిన డిపో మేనేజర్

*నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రం రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి కాణిపాకం, వెల్లూరు గోడ్డెన్ టెంపుల్, అరుణాచలగిరి ప్రదర్శన, కాంచిపురం, తంజావూరు నుండి విజయవాడ ద్వారా నర్సంపేటకి ఐదు రోజుల టూర్ ప్యాకేజికి రెండు సూపర్ లగ్జరీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ నర్సంపేట గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో అరుణాచలం క్షేత్రానికి రెండు సూపర్ లగ్జర్ బస్సులను బుకింగ్ చేసుకోవడం చాలా సంతోషకరమని మిగతా నరర్సంపేట ప్రాంత ప్రయాణికులు కూడా బుక్కింగ్ చేసుకొని అవకాశం ఉందని ఈ టూర్ ప్యాకేజిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో ఆఫీస్ సూపరెండెంట్ రంజిత్, డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, గౌడ సంఘం ముఖ్య సభ్యులు వెంకటేశ్వర్లు, రవి, డిపో ఆఫీస్ స్టాఫ్ సూపర్ వైజర్లు, మెకానిక్ సిబ్బంది, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గడి గురుజు ప్రాంతంలో నిర్మాణాలకు అనుమతులు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కృషి వల్లనే కోరుట్ల పట్టణంలోని గడి గురుజు ప్రాంతంలో నూతన కట్టడాలకు అనుమతులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కోరుట్ల మున్సిపల్ కార్యాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగిందని పలువురు కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణ గడి ప్రాంతంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు వసీం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖయ్యూమ్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సోగ్రాబి, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏఆర్ అక్బర్ లు మాట్లాడుతూ కోరుట్ల గడి గురుజు ప్రాంతంలో 300 ఫిట్ల లోపు నూతన కట్టడాలకు ప్రభుత్వ అనుమతి ఇవ్వకపోవడంతో కోరుట్ల గడ్డి గురుజు ప్రజలు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు గడి గురుజు ప్రాంత ప్రజల కోరిక మేరకు ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్కిటెక్చర్ విభాగం అధికారులను కలిసి ఇట్టి విషయం వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఆర్కిటెక్చర్



విభాగం అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి ఆ ప్రాంతంలో మెమో 8/2153/2013 ప్రకారం గడి గురుజు ప్రాంతంలో 15 ఫీట్ల పరిధిలో ఎలాంటి నిర్మాణాలు ఇతర కార్యకలాపాలు అనుమతులు జారీ చేయవద్దని మున్సిపల్ కమిషనర్ కి తెలియజేశారు. మిగిలిన ప్రాంతాల్లో అనగా 15 ఫీట్ల పరిధి దాటి తరువాత ఇల్లు నిర్మించు కోవడానికి అనుమతులు జారీ చేయాలని వాటికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లకు జయేశ్ రంజన్ ఆర్డినెన్స్ జారీ చేశారు ఇట్టి విషయమై కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరిక మేరకు 15 పిట్ల పరిధి దాటి ఇళ్ల నిర్మాణం చేసుకోవచ్చని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్కిటెక్చర్ విభాగం అధికారులు అనుమతులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియ జేశారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి మీరు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సౌకర్యార్థం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విషయాన్ని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్కిటెక్చర్ విభాగం అధికారులకు విన్నవించి ప్రజల సౌకర్యార్థం ఇంటి నిర్మాణాల కోసం జువ్వాడి నర్సింగరావు కృషి చేస్తే అది మేమే చేశామని స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ నేతలు వాట్సాప్ గ్రూపులో ఫేస్బుక్లో ట్విట్టర్లలో పెట్టుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి తప్ప ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని తానే చేశానని చెప్పుకోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. జువ్వాడి నర్సింగరావు కృషి వలన గడి గురుజు ప్రాంతంలో 15 ఫీట్లు దాటిన తర్వాత ఇంటి నిర్మాణాలకు ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని తెలిపారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## ఆషాడ మాసం మెహేంది కార్యక్రమం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆషాడమాసాని పురస్క రించుకొని మహిళలు పెద్ద ఎత్తున మెహందీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలంతా చేతులకు మెహేంది పెట్టుకొని ఆషాడ మాస ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గుంపుక వందన అన్నం మాలతి, మమత, లత మహిళలు తదితరులు పాల్గొన్నారు

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్.**

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. సోమవారం కోరుట్ల పట్టణంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి పెన్షనర్స్ సమావేశం జరిగింది. సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ రిటైర్మెంట్ పొంది పది మాసాలు దాటినా విరమణ ప్రయోజనాలు, వైద్య ఖర్చుల చెల్లింపులు అందక పోవడంతో ఆర్థికంగా పలు అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల వివాహాలు, ఇంటి నిర్మాణం తదితర అవసరాల కోసం సతమతమవుతున్న పరిస్థితి ఉందన్నారు. పెండింగులో ఉన్న డి.ఏ.లతో పాటు పీఆర్సీ సత్వరం మంజూరు తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ



సమావేశంలో కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, అసోసియేట్ అధ్యక్షుడు రాజేశ్వర్, కోశాధికారి ఎన్.లక్ష్మీ ్ర నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి .సైఫోద్దీన్, సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ మండలాల పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రక్త దానం ప్రాణదానం కోరుట్ల సేవాదల్ సభ్యులు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని మమత హాస్పిటల్ లో చికిత్స పొందు తున్న పట్టణానికి చెందిన విజయ(60)కి అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరమవ్వగా కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు ను సంప్ర దించారు. వెంటనే స్పందించిన నాగరాజు సేవాదల్ కార్యదర్శి నీలి శన్ముఖ్ పటేల్ తెలుపగా స్పందించిన నీలి షన్ముఖ్ పటేల్ 10 వ సారి తన రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా రక్త దానం చేసిన షన్ముఖ్ ను సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, పేషెంట్ బంధువులు తదితరులు అభినందించారు.

## వాలీబాల్ పోటీలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన లో భాగంగా ఈ రోజు మేడిపల్లి మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ టిఎస్డబ్ల్యూఆర్ఎస్ మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో 4 గ్రామాల టీమ్ లు పాల్గొనగా వల్లంపల్లి టీం గెలిచింది. గెలిచిన టీం ను కోరుట్ల సర్కిల్ లెవెల్ పోటీలకు పంపానున్నారు.

## బ్రాహ్మణ ఆర్థిక సంఘ ఆధ్వర్యంలో వన భోజనాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : కోరుట్ల బ్రాహ్మణ ఆర్థిక సంఘ ఆధ్వర్యంలో సమీపంలో గుమ్లాపూర్ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆశాఢమాస సందర్భంగా వనభోజనాలుఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రతిభాపురస్కారాలలో భాగంగా పదవ, ఇంటర్ మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన పాలెపు కార్తికేయ, సహస్ర, సలక్షణ, సౌఖ్య, సుశాంత్, శ్రీవర్షిణి, శ్రీనిధి, హాసిని, శ్రీనుత లకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఇటీవల ఉపాధ్యాయునిగా పదవీ విరమణ చేసిన చిలుక మర్రి శ్రీనివాస్ ఆచార్యుల ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్థిక సంఘ అధ్యక్షులు పాలెపు రామకృష్ణ శర్మ మాట్లాడుతూ సంఘ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలనుండి అనేక కార్యక్రమాలు చేపడు తున్నామని, ఇక ముందు కూడా విద్యార్థుల ప్రతిభను చాటే కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘ చైర్మన్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, గౌరవ అధ్యక్షులు సేనాపతి ప్రవీణ్ ఆచార్య, ప్రధాన కార్యదర్శి నితిన్ కుమార్, కోశధికారి స్వరాజ్, కిషన్ శర్మ, రమేష్ శర్మ, అరుణ్ శర్మ, ఫణింద్ర శర్మ, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు



## కోరుట్ల పశువైద్య కళాశాలలో ఉపాధి అవగాహన సదస్సు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పశువైద్య శాస్త్ర కళాశాలలో ఈ నెల 16న ఉపాధి అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ అంతర్జాతీయ పశుసంబంధిత ఆహార తయారీ సంస్థ బెంటోలి భారత విభాగానికి చెందిన జాతీయ మేనేజర్ సంజీవ్ భరద్వాజ్, తెలుగు రాష్ట్రాల మేనేజర్ లక్ష్మణ్ లు కళాశాల విద్యార్థులకు ప్రైవేటు రంగంలో వెటర్నరీ పట్టభద్రుల కోసం ఉన్న వివిధ ఉద్యోగ, వ్యాపార, ఆవిష్కరణల అవకాశాల గురించి విశ్లేషణాత్మకంగా వివరించారు. అంతర్జాతీయ అవకాశాలపై కూడా విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ డా. దాసరి శ్రినివాస్ పర్యవేక్షణలో, ప్లేస్‌మెంట్ సెల్ అధికారి డా. రాధాకృష్ణ సమన్వయంతో నిర్వహించబడిందన్నారు. అధ్యాపకులు డా. పల్లవి, డా. మోహిత లు కూడా కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొని, విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## భగవాన్ సత్యానంద ఆశ్రమానికి ఎంపీ నిధుల ప్రొసిడింగ్ అందజేత...

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** మండలంలోని అయిలాపూర్ గ్రామంలో నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల నుండి మంజూరు అయినా 4 లక్షల రూపాల ప్రొసిడింగ్ ను శ్రీ భగవాన్ సత్యానంద ఆశ్రమానికి సోమవారం జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి ఆశ్రమ భక్తులకు అందించారు . ఈ కార్యక్రమంలో పార్లమెంటు కో కన్వీనర్ గుంటుక సదాశివ్ జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్, మండల అధ్యక్షులు పంచరీ విజయ్, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారాం ,మాజీ ఉప సర్పంచ్ లింగారెడ్డి , తిరుపతి రెడ్డి , అయిలాపూర్ గ్రామ బూతు అధ్యక్షులు ఎలేటి రాజు అల్లూరు రాజారెడ్డి, అన్నెల సురేష్, భీమనాతి మదన్, గాడిపెల్లి రాజశేఖర్, కటకం నాగరాజు, జలంధర్, జుంగోని నారాయణ, వేల్పుల నరసయ్య, అంకం రవి, ఆశ్రమం అధ్యక్షులు మల్యాల బుచ్చి లింగం, లింగమూర్తి, నరేష్, వేణు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎస్ కె ఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో
# అతిథి అధ్యాపకులకై దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో గల ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో 2025..26 విద్యా సంవత్సరానికి గాను వివిధ సబ్జెక్టులు బోధించుటకు అతిధి అధ్యాపకల కై అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అరిగేల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు ఖాళీల వివరాలు కామర్స్ విభాగంలో 1 కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ 1 ఇంగ్లీష్ 1 చరిత్ర 1 గణిత శాస్త్రము 1 భౌతిక శాస్త్రము1 రాజనీతి శాస్త్రము 1 తెలుగు2 భోదించుటకు అతిధి అధ్యాపకల అవసరం కలదని పేర్కొన్నారు ఇందుకుగాను సంబంధిత సబ్జెక్టులలో పీజీ లో 55 శాతం మార్కులు ఎస్సీ ఎస్టీలకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. పీహెచ్/ నెట్/సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు బోధన అనుభవం సర్టిఫికెట్ గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని అర్హులైన అభ్యర్థులు జూలై 2224 తేదీలలో ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు కళాశాల పని దినములలో తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్స్ జిరాక్స్ తో పాటు ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమర్పించాలని తెలిపారు జులై 25 వ తేదీ శుక్రవారం రోజు ఉదయం 9 గంటలకు ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించబడునని తమ ఒరిజినల్ సర్టిఫికెట్ తో పాటు హాజరుకావాలని తెలిపారు మరిన్ని వివరాలకు అకాడమిక్ కోఆర్డినేటర్ జి. సాయి మధుకర్ 8121513671 కే.సురేందర్ 9182629753 నెంబర్ యందు సంప్రదించగలరని పేర్కొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో
# వాలీబాల్ టోర్నమెంట్

బీర్ పూర్ ప్రభాత వార్త :





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో మండల ఎస్.ఐ రాజు అద్వర్యం లో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జగిత్యాల డిఎస్పీ జగిత్యాల రూరల్ సిఐ సూచనల మేరకు బీర్ పూర్ మండల స్థాయిలో బీర్ పూర్ పోలీసు శాఖ వారు యువత మాదకద్రవ్యాల రహిత నిర్మూలన కోసం కౌన్సిలింగ్ చేస్తూ యువత గంజాయి మత్తు పదార్థాలకు లోను కావద్దని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చదువు ఆటల పైన దృష్టి పెట్టాలని వీటివల్ల ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడప వచ్చు అని తెలిపారు. యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని మంచి ఉద్దేశంతో ఈ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించినామని ఇందులో బీర్పూర్, తుంగూరు, సిర్పూర్, నరసింహులపల్లి, కండ్లపల్లి నుండి 8 జట్లు పాల్గొన్నాయనీ తెలిపారు. వాలీబాల్ టోర్నమెంట్లో బీర్పూర్ యూత్ ప్రథమ స్థానంలో నిలవగా, జెడ్పిహెచ్ఎస్ తుంగూర్ ద్వితీయ స్థానం లో నిలిచారు. విజేతలకు ఎస్.ఐ రాజు బహుమతులను మెడల్స్ ను ఈ టీంలో నుండి సెలెక్ట్ అయిన వారు సర్కిల్ 11 టోర్నమెంట్లో పాల్గొంటారని ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల పోలీస్ శాఖ వారు భరత్, సత్యనారాయణ, మరియు పిఈ.టి లు సిహెచ్ లక్ష్మణ్, మహేందర్,మహేష్, జీవన్ లు పాల్గొన్నారు.

## ఆదర్శవాణి విద్యాకేతన్
## పాఠశాలలో బోనాల వేడుకలు

*దుగ్గొండి, జులై 21, ప్రభాతవార్త*

ఆదర్శ వాణి విద్యానికేతన్ పాఠశాలలో ఆశాడమాసం సందర్భంగా సోమవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహిం చారు. ఉపాధ్యాయు రాలు తెలంగాణ సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముస్తాబై బోనాలను తయారు చేసి తలపై ఎత్తుకొని పోతరాజుల నృత్యాలతో బ్యాండు మేళాలతో అమ్మవారికి బోనం సమర్పించారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేసిన
## శ్రీ దుర్గా సేవా సమితి సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో శ్రీ దుర్గా సేవా సమితి పోచమ్మ వాడ వారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ పలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని వారి నివాసం లో కలిసి అందజేసిన శ్రీ దుర్గా సేవా సమితి పోచమ్మ వాడ సభ్యులు,భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని పరామర్శించిన
## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ సీనియర్ నాయకులు గోగికార్ భూమన్న గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .వెంట మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, నాయకులు దుమాల రాజ్ కుమార్,నక్కల రవీందర్ రెడ్డి,ప్రవీణ్ రావు,క్రాంతి,శివాజీ, భరత్,తదితరులు ఉన్నారు.

## ఘనంగా కొండల్ రావు 94వ
## జన్మదిన వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్సీ రమణ, మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల శ్రీ కాసుగంటి నారాయణ రావు డిగ్రీ కళాశాల 60 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా కళాశాల అభివృద్ధి కోసం చేయాల్సిన కార్యక్రమాలు, కళాశాల వ్యవస్థాపకులు మరియు తొలి ప్రిన్సిపాల్ కొండలరావు 94వ జన్మదిన వేడుకలు హైదరాబాద్లో సోమవారం ఘనంగా నిర్వహించారు.అమీర్ పేట్ లోని సిస్టర్ నివేదిత స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, జగిత్యాల డిగ్రీ కళాశాల ప్రారంభమై 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఈ సంస్థను యూనివర్సిటీగా లేదా స్కిల్ ఇండియా సెంటర్గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జగిత్యాల వార్త

## దాశరథి శతజయంతి ఉత్సవాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



దాశరథీ కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్డమ్ పాఠశాలలో కడమెడ సాహితీ ఆధ్వర్యంలో సోమవారం రోజున కవుల సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కవులు తమ కవితలను చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజయ్య, సత్యానంద్, గంగాచారి, బాబు, నాంపల్లి శ్రీనివాస్, అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీకొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

సారంగాపూర్ ప్రభాత వార్త :





మండలం కేంద్రంలో మండల ఎస్సై గీత అద్వర్యం లో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు ఆమె మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జగిత్యాల డిఎస్పీ జగిత్యాల రూరల్ సిఐ సూచనల మేరకు సారంగాపూర్ మండల స్థాయిలో సారంగాపూర్ పోలీసు వారు యువత మాదకద్రవ్యాల రహిత నిర్మూలన కోసం కౌన్సిలింగ్ చేస్తూ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించినట్లి ఆమె పేర్కొన్నారు. ఇందులో ఆరు టీములు పాల్గొనగా, పెంబట్ల టీం మొదటి విజేతగా, పోతారం టీం రెండవ విజేతగా గెలుపొందారు. గెలుపొందిన వారికి ట్రోఫీ షీల్డు ఎస్సై గీత అందజేశారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ ఆంజనేయులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన
## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన నాయకులు పునుగోటి దామోదర్ రావు,ప్రభాకర్ రావు,సుగుణాకర్ రావు తల్లి పునుగోటి లక్ష్మీ మ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు తదితరులు ఉన్నారు



## గ్రంధాలయ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ మహిళ నాయకురాళ్లు

*కాటారం, జూలై 21, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా సోమవారం కోట రాజబాబు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు శాలువాలతో ఘనంగా సన్మానింపజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు ఆంగోత్ సుగుణ, కొండ రాజమ్మ, మాజీ ఎంపీటీసీ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి రమేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అయిత శకుంతల, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*మహాముత్తారం, జులై 21, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామములో సుదాటి శ్రీనివాసరావు అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి లు పరామర్శించి రూ. 10,000/ ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..బాధిత కుటుంబానికి అండగా ఉంటామని వారు పేర్కొన్నారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ వావిల్ల పాపయ్య, ఠాకూర్ రవి, కొండల్ రెడ్డి, పూల్ సింగ్ ఉన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షునిగా శశిధర్ రావు

*కాటారం, జూలై 21, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షునిగా వాల శశిధరరావును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాటారంలో జరిగిన కార్యక్రమంలో మలహర్ రావు మండలం బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ శశిధర్ రావును జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు ఎన్నికల పరిశీలకులు కొట్టి శ్రీశైలం తెలిపారు. పాఠశాలల సమస్యలు తీర్చడానికి కృషి చేస్తాననీ శశిధర్ రావు అన్నారు. త్వరలో జిల్లా పూర్తిస్థాయి కమిటీ నియమిస్తామని ఆయన సందర్భంగా తెలిపారు.

## ఎస్ఆర్ ఒకేషన్‌ల్‌లో ఘనంగా గోరింటాకు ఉత్సవం

*నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త*

పట్టణంలోని ఎస్సార్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని విద్యార్థినీలు పాల్గొని గోరింటాకు మొక్కకు పూజలు నిర్వహించి గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కొయ్యడి సతన్‌కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గోరింటాకుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఇది చర్మాన్ని చల్లబరుస్తుందని శరీరంలో అనేక ఇన్ఫెక్షన్లను నివారించడంతో పాటు శరీరంలో ఉన్న వేడిని తగ్గిస్తుందని సాంప్రదాయం ప్రకారం ఆశాడ మాసంలో దీనిని మహిళలు శుభకార్యాలకు గోరింటాకు పెట్టుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ కొయ్యడి శిరీష గోరింటాకు చరిత్రలో ఉన్న ప్రాముఖ్యతను మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ద్వారా కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అజ్మీరా సూరయ్య, కళాశాల డైరెక్టర్ కొయ్యడి సరళ, కళాశాల లేక్చరర్స్ జాటోతు సునీత, షారోస్, వరంగంటి శ్వేత, పాలడుగుల సంతోష్, లయన్, ప్రీవ్, బానోతు వెంకటేశ్వర్లు, నునావత్ రమేష్, శాతరాసి కుమార్, బాదావత్ దేవ్‌సింగ్, వరంగల్ సందీప్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రస్మా జిల్లా కమిటీ ఎన్నిక

### అధ్యక్షునిగా వీరమనేని సంపత్ రావు

### ప్రధాన కార్యదర్శిగా జనగామ కార్తీక్ రావు

*కాటారం, జూలై 21, ప్రభాతవార్త*



ట్రస్మా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఎన్నికలు సోమవారం కాటారం మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో జరిగాయి. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా వీరమనేని సంపత్ రావు, ఉపాధ్యక్షురాలుగా బోడేటి మంజుల రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జనగామ కార్తీక్ రావు, సహాయ కార్యదర్శిగా కుడుదుల రాజు, కోశాధికారిగా జాటోత్ నవీన్ కుమార్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కాగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన వీరమనేని సంపత్ రావు అంచలంచెలుగా



ఎదుగుతూ మొదటిసారి కాటారం ఏరియా కమిటీ ప్రధాన కార్యదర్శిగా, కాటారం ఏరియా కమిటీ అధ్యక్షులుగా మూడు సార్లు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా ట్రస్మా లో పదవులు పొందారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ నడిపెల్లి వెంకటేశ్వరరావు, ట్రస్మా రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆడెపు శ్యాం, ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు ముక్కెర రవీందర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్ల రవి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోరం సంజీవరెడ్డి, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు అబ్బో కేశవరెడ్డి, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు డానియల్ రాజు, వివేకానంద పాఠశాల రెస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు, జిల్లా పరిధిలోని ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మహాముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు..

*మహాముత్తారం, జులై 21, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన కోట రాజబాపుని సోమవారం జిల్లా గ్రంథాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి, సరస్వతి పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీ రాజ్, మహిళా మండల అధ్యక్షురాలు ధరంసోత్ సుజాత, ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, మీనాజీపేట మాజీ సర్పంచ్ ఒలపు శంకరయ్య, మహాముత్తారం మాజీ ఉపసర్పంచ్ వేముల మధుకర్, సీనియర్ నాయకులు నూకల రవి, యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్, గుంపుల వెంకటేష్, కొండ గొర్ల అశోక్, గుండాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రంధాలయ చైర్మన్‌ను సన్మానించిన ముస్లిం నాయకులు

*మహాదేవపూర్, జులై 21, ప్రభాతవార్త*



భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన. కోటరాజబాబు ను ముస్లిం హక్కుల పోరాట. సమితి జిల్లా ఉప అధ్యక్షులు ఎమ్ డి అమీన్.మహాదేవపూర్ మండల ఉప అధ్యక్షులు అహ్మద్ ఖాన్, కార్యదర్శి ఖమర్ పాషా, శాలువాతో సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ మహాదేవపూర్ మండలం నుండి అంచలంచేలుగా ఎదుగుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినందుకు వారు పడ్డ కష్టానికి ఫలితం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు వారి నియమానికి కృషిచేసిన ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన డిఎస్పి సూర్యనారాయణ

*పలిమెల, జులై 21, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు మారుమూల మండలం అయినటువంటి పలిమెల పోలీస్ స్టేషన్ ఆవరణలో మహాదేవపూర్ సిఐ రామచంద్ర రావుతో కలిసి కాటారం డిఎస్పి సూర్యనారాయణ మొక్కలు నాటారు. మొక్కలు నాటి 2025 వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలిమెల ఎస్సై జె.రమేష్, ఆర్ఎస్సై వినోద్, సివిల్, టిజీ ఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

*నెక్కొండ, జులై 21, ప్రభాతవార్త*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్‌లు అన్నారు. సోమవారం అలంకానిపేట వెంకటాపురం బొల్లికొండ గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నిరుపేదలకు అందేలా కృషి చేయాలన్నారు. పార్టీ అభివృద్ధికి, రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు లావుడ్య తిరుమల్, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ విగ్రహ ఏర్పాటు అడ్డుకోవడం విచారకరం

గంభీరావుపేట, (ప్రభాతవార్త):

తెలంగాణ సిద్ధాంతకర్త మహోన్నత వ్యక్తి ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం విచారకరమని కేడీసీసీబి చైర్మన్ కొండూరు రవీందర్రావు అన్నారు. సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన జయశంకర్ విగ్రహ పిల్లర్ ను అధికారులు తొలగించడం బాధాకరమన్నారు. మూడు తరాల ఉద్యమాల్లో రాజకీయాలకు అతీతంగా తెలంగాణ తన సర్వస్వమని నమ్మిన మహనీయుని విగ్రహ ఏర్పాటుకు సహకరించవలసింది పోయి తొలగించడం సరికాదన్నారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు. అంతటి మహోన్నత వ్యక్తి విగ్రహం అనుకున్న విధముగా రాజకీయాలకు అతీతంగా విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సెస్ డైరెక్టర్ గోరినేని నారాయణరావు, మండల, పట్టణ



బిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, పెద్దవేని వెంకట్ యాదవ్, కొత్తపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు భూపతి సురేందర్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, గంధ్యా దప్ రాజు, మోతే రాజిరెడ్డి, జంగంపల్లి శేఖర్ గౌడ్, కమలాకర్ రెడ్డి, పిట్ల శ్రీమతి లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



## గాలిపెల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

ఇల్లంతకుంట,(ప్రభాతవార్త



మండలములోని గాలిపల్లి గ్రామంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్ కు చెందిన మాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారు ఏర్పాటు చేసిన శిబిరములో అవసరమున్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. అనంతరం ఉచిత మందులు అందించారు. ఏవైనా సమస్యలు ఉంటే వారిని కరీంనగర్ లోని ఆసుపత్రి కి రావాలని డాక్టర్లు సూచించారు. దాదాపు 100 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు నవీన్, రాజు, దిలీప్, గ్రామస్తులు కరుణాకర్ రెడ్డి, అం జయ్య, సూ ర్యనారాయణ ,దేవారెడ్డి, రవీందర్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

ముస్తాబాద్, (ప్రభాతవార్త

ముస్తాబాద్ మండలకేంద్రంలో తహసిల్దార్ కార్యాలయ భవనం పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం పరిశీలించారు. ముస్తాబాద్ మండలకేంద్రంలో కొనసాగుతున్న తహసిల్దార్ కార్యాలయ భవనం పనులను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కుట్టు మిషన్ల పంపిణీముస్తాబాద్ మండలకేంద్రంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పలువురు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో ముస్తాబాద్ లోని రైతు వేదికలో దాదాపు 28 కుట్టు మిషన్లు మహిళలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్లు మహిళలకు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. మహిళలు కుట్టు మిషన్ల సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ చైర్ పర్సన్ తలారి రాణి, తహసిల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలి



వీర్నపల్లి (ప్రభాత వార్త:

భారతీయ జనతా పార్టీ వీర్నపల్లి మండల శాఖ అధ్యక్షులు మాలోత్ లక్ష్పతి నాయక్ అధ్యక్షతన స్థానిక ముదిరాజ్ సంఘ భవనంలో సోమవారం రోజు స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం నిర్వహించడం జరిగిందిఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా సిరిసిల్ల మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ హాజరై స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపు కొరకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారుఅనంతరం మండల నాయకులు శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉందని గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమేనని ఇదే అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరిస్తాం, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటి గ్రామస్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలనీ, దేశంలో కార్యకర్తల బలం ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు, బిజెపి పార్టీ కార్యకర్తల పార్టీ అని వారి కష్టం ఎప్పుడూ మర్చిపోదాని అన్నారు, భారత ప్రధాని మోడీ సర్కార్ పేద ప్రజలకు మూడు నెలల రేషన్ బియ్యం ఒక్కేసారి ఇచ్చిందని ,రైతులకు బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు, దేశంలో మతం పేరుమీద ఓట్లు అడిగే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్లో ఎంత మంది బీసీలు ఉన్నారాని అన్నారు ? కుల గణన ప్రకారం కనీసం 8 మంత్రిత్వ పదవులు కూడా ఇంకా ఇవ్వలేదని, మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని చెప్పిన డా,, బీ ఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారని, ఆ రాజ్యాంగాన్ని భారతీయ జనతా పార్టీ గౌరవిస్తోందని అన్నారు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం వేలాది గ్రామాలకు సంక్షేమ అభివృద్ధి పథకాలకు నిధులు మంజూరు చేసింది బిజెపి కేంద్ర ప్రభుత్వమే నాని గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

భువనగిరి రూరల్ జూలై 21 (ప్రభాతవార్త

: ప్రజా సమస్యలు పరిష్కరించడమే మా ప్రథమ లక్ష్యమని తక్షణ సమస్యలపై జిల్లా వ్యాప్త కార్యాచరణ రూపొందిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో సోమవారం ఏర్పాటు చేసిన సమా వేశంలో వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల కార్యాచరణ పై ఈనెల 29న చౌటుప్పల్ లోని యం.ఎస్ ఫంక్షన్ హాల్లో జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని మండలాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో గ్రామాల అభివృద్ధి తీవ్రంగా దెబ్బతిన్నదని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రజల మధ్య పనిచేసే సీపీఎం ను గెలిపించడం ద్వారానే గ్రామాలఅభివృద్ధి సాధ్యమవుతుందని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు దుకు సీపీఎం శ్రేణులు సన్నద్ధం కావాలని ఈనెల 29జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.

## వీర్నపల్లిలో ఎంపీ నిధుల ద్వారా మహిళ సంఘం భవన నిర్మాణం

వీర్నపల్లి ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం వీర్నపల్లి గ్రామానికి చెందిన జీవన జ్యోతి గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిధుల నుండి 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ భవన నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని మహిళ సంఘం సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డవేణి గోపి, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, మండల అధ్యక్షులు మాలోత్ లక్ష్పతి నాయక్ ను శాలు వాతో సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కొబ్బరి కాయలు కొట్టి వదిలేసి మహిళలతో ఓటు బ్యాంక్ రాజకీయాలు చేశాయని అన్నారు జీవన జ్యోతి గ్రామ సమాఖ్య భవన నిర్మాణకి 5 లక్షల మంజూరుతో పాటు రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మరింత సహకారం అందిస్తుందని అన్నారు మండలంలో మహిళ సంఘ భవన నిర్మాణాలకు భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నిధుల నుండి మరింత సహాయం ఉంటుందని అన్నారుకార్యక్రమంలో పిట్ల నాగరాజు, భట్టు పిర్యా, మాలోత్ ప్రకాష్ నాయక్, భూక్య రమేష్ నాయక్, తిరుపతి, బానోత్ శ్రీనివాస్, జీవన జ్యోతి గ్రామ సమాఖ్య సంఘం అధ్యక్షురాలు నీలం కవిత, వి ఓ అధ్యక్షురాలు దేశరాజు పద్మ, మహిళ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు

## జయశంకర్ విగ్రహ నిర్మాణానికి వ్యతిరేకం కాదు

గంభీరావుపేట, (ప్రభాతవార

_:ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ సోమవారము ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా భవిష్యత్తులో ఆ ప్రాంతంలో దుకాణాల సముదాయం చేపడతామని అనుకున్నాము కానీ అంతకుమించి తమకు వేరే దురుద్దేశం లేదన్నారు. మహనీయుడు విగ్రహ నిర్మాణంలో తమ వంతు కృషి ఉంటుందని అన్నారు. నిర్మాణం పూర్తయ్యే వరకు గ్రామం పక్షాన తాము దగ్గరుండి సహకరిస్తామన్నారు. తమపై మరియు గ్రామం పై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని వెల్లడించారు. జయశంకర్ విగ్రహాన్ని తాము అడ్డుకుంటున్నామని వస్తున్న ఆరోపణలపై విచారం వ్యక్తం చేశారు. అందుకు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడి బాధ్యతల నుండి తప్పుకోవడానికి నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.

## మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

భువనగిరి రూరల్ జూలై 21 (ప్రభాతవార్త



:సంగారెడ్డి జిల్లా పాశం మైలారంలో నీ సిగాచి ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం నష్ట పరిహారం తో పాటు ,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిఐటి యు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, గొరిగే సోములు , సిలివేరు రమకుమారి, జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ , తుర్కపల్లి సురేందర్, సుబ్బురు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల సాధన కోసం టిబిజికెఎస్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుంది

**టిబిజికెఎస్ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**మాజీ మంత్రి కొప్పులకు ఘన స్వాగతం**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి పరిరక్షణ, కార్మిక హక్కుల సాధన కోసం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని యూనియన్ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. టిబిజికెఎస్ ఇన్‌ఛార్జిగా నియమిత్కులెన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు గోదావరిఖనికి వచ్చిన సందర్భంగా యూనియన్ శ్రేణులు సోమవారం ఘన స్వాగతం పలికారు. గోదావరిఖని మున్సిపల్ ఆఫీస్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు అక్కడి నుంచి రాజ్యలక్ష్మి ్మ పంక్షన్ హాల్ వరకు ్బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి ్మ గార్డెన్స్‌లో టిబిజికెఎస్ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన ఆత్మీయ సన్మానం చేశారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ టిబిజికెఎస్ గుర్తింపు సంఘంగా పదేళ్లల్లో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో సింగరేణి ఉద్యోగులకు గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, కారుణ్య నియామకాల పేరిట సుమారుగా 20 వేల మంది డిపెండెంట్‌లకు సింగరేణి ఉద్యోగాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా కార్మికులకు కార్మిక కుటుంబ సభ్యులకు మెరుగైన కార్పొరేట్ వైద్యం, కార్మికుడు సొంత ఇంటికి గాను పది లక్షల వడ్డీ లేని రుణం, మహిళలకు సింగరేణి సంస్థలో ఉద్యోగావకాశాలు కల్పించడం, కార్మికుడు ఉంటున్నటువంటి క్వార్టర్లలో ఎసి సదుపాయం, ఇలా అనేక సంక్షేమ పథకాలను, సౌకర్యాలను కార్మికులకు అందించడం జరిగిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం అధికమైందని, దానివల్ల సంస్థ మనుగడకే ముప్పువాటిల్లే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. సింగరేణి సంస్థ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికుల పక్షాన పోరాడాల్సిన అవసరం ఉందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు ఆదేశాల మేరకు టిబిజికెఎస్ ఇన్‌ఛార్జి యూనియన్‌ను బలోపేతం చేసే దిశగా రానున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టిబిజికెఎస్‌ను గెలిపించడానికి, కార్మిక హక్కులను, కార్మిక సంక్షేమాలను కాపాడటానికి ప్రతీ ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధూకర్, నాయకులు నడిపల్లి దివాకర్, కౌశిక హరి, ఒరగంటి రమణా రావు, పిటి.స్వామి, సురేందర్ రెడ్డి, మాదాసి రామ్మూర్తి, నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, జావిద్ పాషా, సంపత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వడ్డెపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, నాగెల్లి సాంబయ్య, బండి రమేష్, మేడిపల్లి సంపత్, మల్రాజ్ శ్రీనివాస రావు

# అభివృద్ధి పనులలో అవకతవకలు

- ◆ అగ్రిమెంట్ లేకుండా పనులు
- ◆ వర్క్ ఆర్డర్ లేకుండా పనులు
- ◆ అధికారులు ఏం చేస్తున్నారు
- ◆ అధికారులు సమాధానం చెప్పాలి
- ◆ మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి పనులలో అగ్రిమెంట్ లేకుండా వర్కర్ లేకుండా ఎలా పనులు చేస్తారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారులపై మండిపడ్డాడు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ఏ ఐ సీ సీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మ దిన వేడుకలను ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి కేక్ కట్ చేశారు.మల్లికార్జున ఖర్గే నాయకత్వం వర్ధిల్లాలి.. రాహుల్ గాంధీ.. నాయకత్వం వర్ధిల్లాలి..అంటూ నినాదాలు చేశారు.అనంతరం మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల మున్సిపాలిటీ లో15.6 కోట్లతో వివిధ వార్డుల్లో పనులు చేపట్టేందుకు స్థానిక కాంట్రాక్టర్లకు అవకాశం లభిస్తుంది అని గతంలో లేఖ కూడా రాశాను.సింగిల్ ప్యాకేజ్ గా రూపొందించి పనులు చేపట్టడంతో స్థానిక కాంట్రాక్టర్లకు అవకాశం లేదు.కేవలం 15 శాతం మాత్రమే బీట్ రోడ్డు తో స్పెషల్ గ్రేడ్ కాంట్రాక్టర్లు ఉన్న వారు మాత్రమే పాల్గొనే అవకాశం లభించడంతోస్థానికులు కాంట్రాక్ట్ లో పాల్గొనే అవకాశం లేదని కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యంతరం వ్యక్తం తెలపడం జరిగిందన్నారుసహజంగా టెండర్ ఫార్మాలిటీస్, అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతనే వర్క్ ఆర్డర్ జారీ చేయాలి.ఏవిధమైన టెండర్ అగ్రిమెంట్ కాలేదు.. ఎటువంటి వర్క్ ఆర్డర్ లేకుండా పది వార్డుల్లో పనులు జరుగుతున్నాయి.మున్సిపల్ అధికారులు మార్కౌట్ ఇస్తున్నారా.. లేక కాంట్రాక్టర్ ఎటువంటి అనుమతులు లేకుండా పనులు చేస్తున్నారా..లేమున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకుండానే పనులు చేస్తున్నారా తెలియడం లేదన్నారుఆన్లైన్ లో ఇంజనీరింగ్ అధికారులు ధృవీకరణ లేకుండా పనులు చేపట్టడం ఆశ్చర్యం కలిగిస్తుంది.అగ్రిమెంట్ లేకుండా.. పనులు చేపట్టడం సుదీర్ఘ రాజకీయ జీవితంలో నేను ఎన్నడు చూడలేదు అన్నారు గౌరి శంకర్ ఇన్ఫ్రా లిమిటెడ్ ఎవరు.. వారికి ప్రభుత్వ నిబంధనలు వర్తించవా..చట్టంలో ప్రత్యేక మినహాయింపు ఏమైనా ఇచ్చారా తెలియడం లేదన్నారుజగిత్యాల పట్టణంలో పది వార్డుల్లో పనులు జరుగుతున్నాయి... రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో జగిత్యాల మున్సిపాలిటీలో మార్పు వచ్చింది అనుకున్నాం. కానీ గత బీఆర్ఎస్ పాలన మున్సిపాలిటీ గానే కనపడుతోంది అన్నారు.ప్రత్యేక అధికారి కలెక్టర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ నియమ నిబంధనలను అనుగుణంగా పనులు జరుగుతాయి ఆశిస్తే గత బీ ఆర్ ఎస్ పాలన కనపడుతుంది.జగిత్యాల మున్సిపాలిటీలో ఏం జరుగుతుందో కలెక్టర్ పర్యవేక్షించాలి అన్నారు.జగిత్యాల జిల్లా లో ఎటువంటి అగ్రిమెంట్ లేకుండా, వర్క్ ఆర్డర్ జారీచేయకుండా చేపడుతున్న పనులనుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి లేఖా ద్వారా తీసుకెళ్తున్న మన్నారు.ఇంజనీరింగ్ అధికారులుస్పందించి, అగ్రిమెంట్ పూర్తి అయితే మీడియా ఎదుట అగ్రిమెంట్ పేపర్లు ప్రవేశపెట్టాలి అన్నారుఅగ్రిమెంట్ అయింది ఎప్పుడూ..వర్క్ ఆర్డర్ ఎప్పుడూ ఇచ్చారు..అధికారులు చెప్పాలి అన్నారుఏ విధమైన వర్క్ ఆర్డర్ లేకుండా పనులు జరుగుతున్నాయా..సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తుంటే జగిత్యాల మున్సిపాలిటీమాత్రం ప్రభుత్వం మారిన తర్వాత కూడా జగిత్యాల మున్సిపాలిటీలో మార్పు రాకుంటే ఎలా అని మంది పడ్డాడుఅగ్రిమెంట్ లేకుండా..వర్క్ ఆర్డర్ లేకుండా పనులు చేపట్టవచ్చా అధికారులు చెప్పాలి అన్నారుగౌరి శంకర్ ఇన్ఫ్రా లిమిటెడ్..ఎవరు అని చట్టాలకు అతీతంగా వ్యవహరించే అధికారులను బయటకు తీయాలి. అన్నారు.ఇట్టి పనుల విషయంలోకలెక్టర్ విచారణ చేపట్టాలి..బాధ్యుల పై చర్యలు చేపట్టాలి అని పేర్కొన్నారుకార్యక్రమంలో బండ శంకర్ కళ్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, జున్ను రాజేందర్, కొంద్ర జగన్, పూర్ణ చందర్ రెడ్డి, షేక్ చాంద్ పాషా, మన్సూర్, మున్నా,నేహాల్, పుప్పాల అశోక్, రఘు,రజనీకాంత్ , గుండ మధు , హరీష్ , రాజేశ్ , ప్రదీప్ , అభి , సాయి , వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి మండలంలో
# కొత్త రేషన్ కార్డుల పంపిణి

- ◆ త్వరలో మండలంలో అన్ని ప్రభుత్వ భవనాల నిర్మాణం
- ◆ మండలంలో 329,కొత్త రేషన్ కార్డుల పంపిణి

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు పదేండ్ల ఎదురు చూపులతో విసిగిపోయిన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ గృహనిర్మాణలు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రాజీవ్ యువ వికాసం, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతులకు రుణమాఫీ చేపట్టి అమలు పరుస్తుందని తద్వారా పేద ప్రజల కుటుంబాలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వ సారద్యంలో వెలుగులు నింపిందని రాష్ట్రంలో దొరల గాడిలా పాలన పోయి ప్రజాపాలన మొదలయిందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రోజు నిర్వహించిన కొత్త రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో అన్నారుఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రేషన్ కార్డుల కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని అన్నారు కార్డు ఉంటే ఎప్పుడైనా మీసేవ కేంద్రాలలో మార్పులు చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు కొత్తగా వీర్నపల్లి మండలంలో 329 మందికి కొత్తగా రేషన్ కార్డులు పంపిణి చేయడం జరుగుతుందని నూతనంగా వీర్నపల్లి గ్రామానికి 54 కార్డులు జరిచేయడం జరిగిందని అన్నారు త్వరలోనే వీర్నపల్లి మండలానికి ఎమ్మార్వో భవనం, ఎంపిడిఓ భవనం,గోదాం నిర్మాణం చేపట్టం జరుగుతుందని మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి జరిగేలా చూస్తామని అన్నారుఇట్టి రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, భూత శ్రీనివాస్, బొంగు తిరుపతి,భూక్య మదన్,భూక్య సంతోష్ నాయక్, లచ్చిరాం గజన్ లాల్, నక్క శ్రీనివాస్, మండేపల్లి రవి, భూక్య సంతోష్ నాయక్,ఆర్ డి ఓ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో ముక్తార్ పాషా, ఎంపిడిఓ బిరయ్య,పౌర సరఫరాల జిల్లా అధికారులు, లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.

# టీయుడబ్ల్యుజె జిల్లా కార్యదర్శికి ఆత్మకూర్‌లో సన్మానం

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన బిజ్జారపు నవీన్ టీయుడబ్ల్యుజె హెచ్ 143 జిల్లా సంయుక్త కార్యదర్శిగా,మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు గా ఇటీవల ఏకగ్రీవంగా నియమకమైన సందర్భంగా ఆత్మకూర్ గ్రామంలో అంబేద్కర్ కూడలి వద్ద వివిధ పార్టీల, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సోమవారం ఘనంగా సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లా డుతూ..ఆత్మకూర్ కు చెందిన వ్యక్తి జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో పదవులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఇంకా ఎన్నెన్నో గొప్ప పదవులు పొందాలని అన్నారు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగుల బలరాం మూర్తి,అంబేద్కర్ సంఘం నాయకులు నేరేళ్ల లక్ష్మణ్,కాంగ్రేస్ పార్టీ ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు నేరేళ్ల శ్రీనివాస్,న్యాయవాది నేరేళ్ల శ్రీధర్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలివేరి దిలీప్ గౌడ్,నాయకులు తిపిరెడ్డి జీవన్ రెడ్డి,యేలేటి మహిపాల్ రెడ్డి,దాత్రిక లక్ష్మినారాయణ,మ్యాన ప్రసాద్,తుమ్మల శిముడయ్య,పసుల సుమన్, చౌటుపల్లి మున్నా, నేరేళ్ల సృజన్,చుక్క సాగర్,మొండి భూమేష్,లక్కం గంగాధర్,బిజ్జరపు ప్రశాంత్,మధు,వెంకటేష్,గుండవేని రాజం, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇప్పటికీ సీఎంగా కెసిఆర్ రావాలనుకుంటున్నారు

◉ 70 సంవత్సరాలల్లో చేయని అభివృద్ధి పదేళ్ల పాలనలో చేశాం..

◉ దొంగ హామీలతో గద్దెలెక్కిన కాంగ్రెస్

◉ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల పాలనతో నే రాష్ట్ర ప్రజలు విసుకు చెందుతున్నారని, ప్రజలు ఇప్పటికీ సీఎంగా కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మానకొండూరు మండల సదాశివపల్లి గ్రామంలోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో మానకొండూరు మండల బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. 70 సంవత్సర కాలంలో చేయని అభివృద్ధిని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వంద శాతం అభివృద్ధి చేశామని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధిపై ప్రజల్లోకి తీసుకువెళ్లకపోవడమే చేసిన తప్పు అని, దీంతో ఓడిపోయామని గుర్తు చేశారు. నిజం గడప దాటకముందు, అబద్ధం ఊరంతా పాకడంతో కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో మోసం చేశారని, ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని స్థాపించి ఉద్యమాన్ని చేపట్టి రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ప్రజల కోసమే అన్నారు. మానకొండూర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ ఇప్పటికీ ప్రజల్లో బలంగా ఉందని, స్థానిక ఎన్నికల్లో గెలుపు మనదే అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతుల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రాజెక్టులు నిర్మించి పంట సాగుకు నీళ్లు, చెరువులు నీటితో కళకళలాడేయని, 24 గంటల విద్యుత్తును అందించామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంట సాగుకు నీరు లేక రైతన్నలు నానా కష్టాలు పడుతున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో మార్పు కోసమే తను ఓటమి చెందానని, అయినప్పటికీ పార్టీ కార్యకర్తలు ప్రజల మద్దతును మరువలేదన్నారు. ఇందిరమ్మ పథకంలో నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం నగదు మంజూరు చేస్తే, అది మేమే అందిస్తున్నామని కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటున్నారని తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేక, ఇతర పార్టీల వారిని చేర్పించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే గ్రామాలకు కాపలాదారులుగా ఉంటామని తెలిపారు. ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపీపీ అన్ని స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమన్నారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, దేవేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎడ్ల సుగుణాకర్, ఊటూరు సొసైటీ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, మండల నాయకులు శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, మురళి, రేణుక, ఎండి గౌస్ పాషా, మాజీ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 90 లక్షల నిధులతో వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన

◆ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే విజ్జన్న

◆200 కోట్ల తో మండలంలో పలు అభివృద్ధి ఎమ్మెల్యే

ఓదెల ప్రభాతవార్త



ఓదెల మండల కేంద్రంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం 2.10 లక్షల లీటర్ల సామర్థంతో 90 లక్షల రూపాయల నిధులతో నిర్మించబోయే రెండు వాటర్ ట్యాంక్ ల నిర్మాణం కోసం సోమవారం శంకుస్థాపన చేసినారు మండల కేంద్రంలోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్లో ఓదెల మండలంలోని పెద్ద కోమిరే, భీమరపల్లె, జీలకుంట, మడక, నాంసానిపల్లి, లంబాడితండ తో పాటు అబ్బిడిపల్లి గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా ఓదెల శ్రీ.మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే విజయరమణ రావుతదనంతరం ఒగ్గు పూజారులకు 10 లక్షల నిధులతో నిర్మించబోయే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు అనంతరం ఎన్నికల సమయంలో ఓదెల గ్రామా ప్రజానీకానికి ఇచ్చిన హామీ ప్రకారం నెరవేర్చటానికి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణారావు కు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేస్తున్నారు మానేరు వాగు నుండి పైపు లైన్ వేసి ఓదెల గ్రామ ప్రజలకు త్రాగు నీటి సంపును ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణా రావు తదుపరి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల ముందు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఇంటి ఇంటికి విజ్జన్న అనే కార్యక్రమంలో ఐదు రోజులు ఓదెల గ్రామంలో పాదయాత్ర చేసినప్పుడు మహిళా సోదరిమణులు మానేరు నీరు కావాలని ఆనాడు అడగడంతో దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈరోజు దాదాపు 90 లక్షల రూపాయల నిధులతో రెండు నూతన వాటర్ ట్యాంక్ ల నిర్మాణం కోసం భూమి పూజ చేసి శంకుస్థాపన చేసుకోవడం జరిగింది అలాగే 6 సంవత్సరాల తరువాత మడక మానేరు వాగు నుండి ఓదెల గ్రామం వరకు 35 లక్షల రూపాయలతో పైపు లైన్ వేసి మోటారు పంపు వాటి మరమ్మాతులు చేపించి ఇచ్చిన హామీ ప్రకారం ఓదెల గ్రామ ప్రజలకు మానేరు వాగు నుండి మంచి నీరు అందించడం కోసం సంపును ప్రారంభించుకోవడం జరిగిందని అలాగే ఓదెల గ్రామంలో ఇప్పటి వరకు 34 కోట్ల రూపాయల నిధులతో రెండు మంచి నీటి వాటర్ ట్యాంక్ లు మరియు డబుల్ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజిలు మరియు కమ్యూనిటీ హాల్లు, హెల్త్ సెంటర్లు, పాఠశాల భవనాలు, ప్రహరీ గోడలు, హాస్టల్ మారమ్మత్తు లు, ప్రభుత్వ ఆసుపత్రి మరమ్మతులు తో పాటు 148 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మతులు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందన్నారు పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల రేషన్ కార్డుల మంజూరి పత్రాలను అందించారురెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయం కోసం 10 లక్షలకు పెంపు సన్న వడ్ల ధాన్యానికి క్వింటాల్కి 500 బోనస్ ఈ ఏ సంగీలో పండించిన సన్న రకం ధాన్యాని పండించిన రైతుల ఖాతాలలో 31 కోట్ల రూపాయల బోనస్ 20 రోజులలో పడతాయని అన్నారు స్థానిక ఎన్నికల తర్వాత మహిళ సంఘం భవనానికి కృషి చేస్తానని నేను ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరంన్నర కాలంలోనే మండలంలో 200 కోట్ల నిధులతో ఇన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో జీ తిరుపతి హౌసింగ్ ఏఈ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ గోపు నారాయణరెడ్డి చింతి రెడ్డి విజేందర్రెడ్డి కోట సత్యనారాయణ రెడ్డి అంబాల కొమురయ్య పిట్టల రవికుమార్,చింతం కుమారస్వామి నాగపురి రవి గడి గొప్పల సంతోష్ రాపల్లి రాజయ్య పిట్టల నర్సింగ్ తీర్థాల వీరయ్య మార్క సతీష్ కొండ్ర లక్ష్మణ్ మినుగు సంతోష్ తీగల సదానందం రేగుల సదానందం మాట్ల కుమార్ రాచర్ల రాకేష్ తాళ్లపల్లి సునీల్ అధికారులు వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పలు గ్రామాల ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ ఎనిమిదవ డివిజన్‌కు చెందిన జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఈసీ మెంబర్, ప్రైమ్ 9 రిపోర్టర్ సిరిసిల్ల అనిల్ కుమార్ తండ్రి సిరిసిల్ల నర్సయ్య శనివారం మృతిచెందగా మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,గడ్డం నాగరాజు, సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపుతూ, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,ఉల్లెంగుల ఏకానందం, మాజీ ఆత్మ కమిటీ అధ్యక్షుడు పాశం అశోక్ రెడ్డి, నాయకులు మాతంగి లక్ష్మణ్,పొన్నం అనిల్ గౌడ్, ఓదెలు యాదవ్..మృతుని కుమారులు సిరిసిల్ల రాములు, అనిల్ కుమార్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం లో 2001..02 సంవత్సరంలో చదివిన పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం రోజున



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చదువుకున్న పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎస్సై ఆర్ సాయికృష్ణ హాజరై మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ వృత్తి తో బాటుగా తోచినంతలో సమాజ సేవ చేయాలని అకాంక్షించారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి నేడు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాను అని ఎస్సై అన్నారు. అనంతరం తమకు విద్య నేర్పిన గురువులను పూలమాలతో సత్కరించి, మెమెంటో, శాల్వాలతో ఘణంగా సన్మానించారు. గురువులు మాట్లాడుతూ తెలుగు భాషను, ప్రభుత్వ బడులను బతికించాలని, కార్పోరేట్ చదువుల మోజులో, మాయలో నుండి బయటకు రావాలన్నారు. తాము విద్య నేర్పిన విద్యార్థులు ప్రయోజకులైన వేళ ఆనందంగా, గర్వాంగా ఉందన్నారు. తాము చదువుకున్న పాఠశాల కు ఎంత సేవ చేసినా తక్కువే అని, రుణం తీర్చుకోలేమని పూర్వ విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం పదవ తరగతి చదువుచున్న విద్యార్థులకు ఇరవై వేల రూపాయల విలువైన రీడింగ్ చైర్, రైటింగ్ ప్యాడ్ లను అందజేసి చేయూత ను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, రిటైర్డ్ ఉపాధ్యాయులు శివప్రసాద్, నజీమ్ అహ్మద్, సునీత, రాజిరెడ్డి, కుమారస్వామి, రాజేశ్వర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు పవన్, రాజు, సురేష్, రజనీకాంత్, మోహన్, రమేష్, భాగ్య, సరోజన, చంద్రకళ, అర్చన, అనిత తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో.. జాబ్‌మేళా పండుగ సక్సెస్

**పోటెత్తిన యువతి, యువకులు..**
**ఉద్యోగభర్తీకి పాల్గొన్న 85కంపెనీలు..**
**నిరుద్యోగ యవతకు ఇది గొప్ప వరం..**
**ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రోజు రోజుకు సమాజంలో పెరుగుతున్న లక్షలాది మంది విద్యావంతులకు వారు చదివిన చదువులకు ఆయా రంగాలలో ఉద్యోగాలు లభించక, స్కీల్ డెవలప్‌మెంట్ నైపుణ్యత, ఎక్రస్ట్రార్డినరీ పేరుతో యువత ఉద్యోగాలకు నోచుకోలేకపోతుంది. హైద్రాబాద్, బెంగుళూర్, పుణే, నాగపూర్, ముంబాయి, ఢిల్లీలాంటి ప్రాంతాలకు యువత వెళ్లలేక ఉద్యోగాల కోసం చాలా కాలంగా పడిగాపులు కాస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో విద్యావంతులైన నిరుద్యోగ యువతి, యువకులు వారి తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి తనకు ఉన్న పరిచయాలతో బిఆర్ఎస్ పార్టీ అధినేతల సహాకారంతో లేట్‌గానైన, లేటెస్ట్‌గా శాసన సభ్యునిగా గెలుపొంది 20మాసాలు కావస్తున్న తరుణంలో సోమవారం హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన జాబ్‌మేళాకు ఇంటర్ మొదలుకుని, డిగ్రీ, పిజీ, బిటెక్, ఎంటెక్, ఎంబిఏ లాంటి ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువత 5000మంది యువత రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో 85కంపెనీలు అక్కడిక్కడ ఆయా కంపెనీల నిష్ణాతులైన హెచ్‌ఆర్‌లచే ఇంటర్వ్యూలు నిర్వహించి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో హర్షధ్వనాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన జాబ్‌మేళాలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నిరుద్యోగ యువతను, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు



ఉపాధిదారి చూపించడమే శాసనసభ్యునిగా నా కర్తవ్యం అని, యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని, ఎక్కడైన ఉద్యోగం చేసేందుకు యువతి, యువకులు మానసికంగా సిద్దంగా ఉండాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నిరుద్యోగులకు పిలుపు నిచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఏ పనిచేసిన రాజకీయాలకు అతీతంగా పనిచేయడం జరుగుతుందని, ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తర్వాత పూర్తి స్థాయిలో నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసమే తన వంతుగా కృషి చేస్తున్నానన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యోగ మేళాలు నిర్వహించి, వారికి ఉపాధి మార్గం చూపించడమే తన కర్తవ్యం అని కౌశిక్‌రెడ్డి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కేటిఆర్, హరీష్‌రావు వంటి నాయకుల స్పూర్తితో, వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కౌశిక్‌రెడ్డి వెల్లడించారు. జాబ్‌మేళా విజయవంతం కావడం తనకు ఆనందాన్ని కల్గించిందన్నారు.

### ఉద్యోగ మేళాకు అపూర్వ స్పందన..

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ జాబ్‌మేళాకు ఊహించిన దానికంటే అపూర్వ స్పందన లభించింది. దీనితో అశేశంగా తరలివచ్చిన నిరుద్యోగుల కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేసారు. ఇంటర్వ్యూల కోసం వచ్చిన 5000



మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి, మూడు వేల మందిపై చిలుకు యువతి, యువకులకు ఉద్యోగ అవకావాలు కల్పించినట్లు తెలిపారు. అనంతరం వారికి భోజన సదుపాయం కల్పించారు. అనేక ప్రాంతాల నుండి వచ్చిన 85కంపెనీల ప్రతి నిధులకు ఏర్పాట్లు నిర్వహించగా, వారి కోసం వాలంటీర్ నియామకం, ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు, ఇంటర్వ్యూల కోసం ప్రత్యేక చాంబర్లు ఏర్పాటు చేసారు. దీనితో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జాబ్‌మేళా విజయ వంతం అయింది. ఈ జాబ్‌మేళాకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి నిరుద్యోగ యువతి, యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. హన్మకొండ, కరీంగనర్, హైద్రాబాద్ వంటి పట్టణాలలో ఉద్యోగ అవకాశాలకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నిరుద్యోగులను ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంపెనీల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండి శ్రీనివాస్, సింగిల్‌విండో అధ్యక్షులు కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు ఆకినపల్లి శిరిషతో పాటు హుజురాబాద్ నియోజకవర్గ మాజీ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో హజరైయ్యారు.

## అమ్మ ఆరోగ్యమే.. సమాజ సౌభాగ్యం.. వికాస తరంగిణీ

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం ఆధ్వర్యంలో గత కొన్ని మాసాలుగా శ్రీ రామానుజ చిన్నజీయర్ స్వామి ఆశీస్సులతో వికాస తరంగిణీ నిర్వహిస్తున్న మహిళా ఆరోగ్య వికాస్ ఉచిత ఆరోగ్య శిభిరాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం జమ్మికుంట పట్టణంలో అమ్మ ఆరోగ్యమే సమాజ సౌభాగ్యంగా భావించి మహిళలకు గర్భాశయ ముఖద్వార, రొమ్ము పరీక్షలు ప్రముఖ వైద్యులచేత జమ్మికుంట వికాస తరంగిణీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వికాస తరంగిణీ అధ్యక్షులు గౌతంరావు, ప్రముఖ వ్యాపారి బచ్చు వీరలింగంలు మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తి తన కోసం, తన కుటుంబం కోసమే కాకుండా ఈ మానవ జన్మలో తన సహాకారం ప్రత్యేక్షంగానో..



పరోక్షంగానో.. ఏదో ఒక రూపంలో పలువురికి ఉపకారం చేకూర్చే విధంగా మసులుకున్నప్పుడే మానవజన్మకు స్వార్థకత చేకూరుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు డింగరి హరికృష్ణమా చార్యులు, పుల్లూరి ప్రభాకర్‌రావు, పుల్లూరి శ్రీనివాస్, అంతం రాజిరెడ్డి, ఎదులాపూరం వెంకటేష్, శీలం శ్రీనివాస్, ఎలవేని సమ్మయ్య, మహిళా వికాస అధ్యక్షులు కర్ర రజిత దేవిలతో పాటు వికాస తరంగిణీ సభ్యులు పాల్గొన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ యం మౌనిక, డాక్టర్ పద్మ, డాక్టర్ సాగరిక ఆధ్వర్యంలో 108 మందికి ఉచిత వైద్యం నిర్వహించారు.

## చాణక్య డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో సోమవారం ఘనంగా బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్దులు వివిధ రకాల అమ్మవారి వేషాలతో అలంకరించుకొని బోనాలను తల్లికి సమర్పించారు. అదే విధంగా వివిధ నృత్యాలతో సంబరంగా బోనాల పండుగను జరుపుకొని పండగ గొప్పతనాన్ని ఒకరికొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బెట విజయ రవీందర్, డైరెక్టర్లు బి. ప్రభాకర్, ఏ. శ్రీనివాస్, కే. విజేందర్ రెడ్డి, సిహెచ్ చిరంజీవి, సిహెచ్. శివ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ వి. వంశీకృష్ణ, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.




## దేవాలయంలో ప్రణవ్ బాబు ప్రత్యేక పూజలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ పట్టణంలోని కేసి క్యాంప్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వన భోజన కార్యక్రమం జరిగింది. ఈ



సందర్భంగా బ్రాహ్మణ సంఘం సభ్యులతో మమేకమై మాట్లాడి పలు విషయాలను ప్రస్తావించారు. దేవాలయానికి ప్రణవ్ బాబు వచ్చిన సందర్భంగా వేద పండితులు నందకిషోరాచార్యులు, ఇతర పురోహితులు ప్రణవ్ బాబుకు ఘనంగా స్వాగతం పలికి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్రాహ్మణ సంఘం సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## డిఎస్పి మహేష్‌బాబు కుటుంబాన్ని పరామర్శించిన.. ఒడితల ప్రణవ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డిఎస్పిగా విధులు నిర్వర్తిస్తున్న జీదుల మహేష్‌బాబు నాలుగు రోజుల క్రితం హుజురాబాద్‌లో గుండెపోటుతో మరణించగా, ఆదివారం రాత్రి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీ నేతలు కరీంనగర్‌లోని మృతిచెందిన మహేష్‌బాబు ఇంటికివెళ్లి హుజురాబాద్ ఎసిపిగా పనిచేస్తున్న వి మాధవి, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకుముందు మహేష్‌బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గుండెపోటు వచ్చిన సమయంలో హుజురాబాద్ కెసి క్యాంపు నుండి ప్రభుత్వ ఆసుపత్రికి ఎంత సమయంలో తీసుకువచ్చారు. పలు అంశాలను ప్రణవ్‌బాబు అడిగి తెలుసుకున్నారు. మహేష్‌బాబు అకాల మృతి పోలీస్‌శాఖకు, ప్రజలకు తీరని లోటన్నారు. ఆయన ఫ్రెండ్లీ పోలీస్‌గా పనిచేసిన ప్రతిచోట ప్రజలమన్నలను పొందిన గుర్తింపు ఆయనకు ఉందన్నారు. మహేష్‌బాబు కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రణవ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సింగిల్‌విండో అధ్యక్షులు కటంగూరి శ్రీకాంత్‌రెడ్డి, సందమల్ల బాబు, సందమల్ల నరేష్, న్యాయవాది మొలుగూరి సదయ్య, కొల్లూరి కిరణ్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయినికి.. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఒడితల ప్రణవ్..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డికి సోమవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్‌లు హన్మకొండలోని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఇంటికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు తినిపించారు. రాజేందర్‌రెడ్డి నిండ నూరేళ్లు ప్రజాసేవలో పాలు పంచుకోవాలని, ఆయన సుఖ సంతోషాలతో ఇలాంటి పదువులు మరెన్నో అదిరోహించాలని ఒడితల ప్రణవ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్సాని రమేష్‌గౌడ్, సందమల్ల బాబు, సందమల్ల నరేష్, కొల్గూరి కిరణ్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు కీలకం

◆సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కార్మిక బొగ్గు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



తెలంగాణ రైజింగ్ – 2047 దృష్ట్యా రాష్ట్రంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏ టి సి) అభివృద్ధి, పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు బొగ్గు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అధ్యక్షతన సోమవారం హైదరాబాదులో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణా కోర్సులు అందించాలన్న దిశగా కార్యాచరణ రూపొందించాల్సిన అవసరాన్ని ఇద్దరు నేతలు స్పష్టంగా తెలియజేశారు. ఏ టీ సి అభివృద్ధిపై ప్రగతిని సమీక్షి ఒచిన అనంతరం, సీఎం మరియు మంత్రి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.అందుబాటులోకి వచ్చిన 49 ఏ టి సి లతోపాటు మిగిలిన కేంద్రాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఫేజ్1లో 25, ఫేజ్2లో 40, ఫేజ్3లో 46 ఏ టి సి లను అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు సమావేశంలో వివరించారు.జీనోమ్ వ్యాలీలో ఫార్మా, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగాలపై ప్రత్యేక మోడల్ ఏ టి సి ఏర్పాటు చేయాలని నిర్ణయించబడింది. ఇందుకోసం అవసరమైన స్థలాన్ని కేటాయించి, ఆధునిక శిక్షణా సదుపాయాలతో ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించబడింది.ఏ టి సి ల అభివృద్ధిపై సీఎం స్వయంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు నైపుణ్యం కలిగిన నిర్మాణ సంస్థల సహకారం అవసరమైతే తీసుకోవాలని అధికారులను ఉద్దేశించి సూచించారు. ఈ సమీక్ష సమావేశం రాష్ట్ర యువతకు నైపుణ్యవంతమైన శిక్షణ అందించడానికి, పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను సిద్ధం చేయడంలో కీలక మైలురాయిగా నిలిచే విధంగా జరిగింది.

## పెద్దపల్లి వార్త

### కన్నుల పండుగగా గాయత్రిలో బోనాల వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం బోనాల పండుగ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ముందుగా గోరింటాకు వేడుక నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు, నాక్ కో ఆర్డినేటర్ శారద బోనం ఎత్తుకొని తోటి ఉపాధ్యాయులతో వచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అల్లంకి రజని శ్రీనివాస్ మాట్లాడుతూ కాకతీయ కాలం నాటి నుంచి ఈ బోనాల పండగ ఉందేదని, శతాబ్దాల చరిత్ర ఈ పండుగకు ఉందని తెలియజేస్తూ బోనాల వేడుక విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, ఆట పాటతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీ మహా సుదర్శన, శ్రీ రాజా శ్యామల త్రయట్నీకా యజ్ఞ మహోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త



గోదావరిఖనిలో లోక కల్యాణార్థం రాష్ట్రీయ సాధు సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు తూడి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ మహా సుదర్శన, శ్రీ రాజా శ్యామల త్రయట్నీకా యజ్ఞ మహోత్సవం ప్రారంభమైంది. సోమవారం నుంచి మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరుగనున్నాయి. గోదావరిఖని జీఎం కాలనీలోని సత్యసాయి నిలయంలో జరుగుతున్న ఈ మహాయజ్ఞంలో దేశ నలుమూలల నుంచి వివిధ పీఠాధిపతులు హాజరవుతున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు వేదమంత్రోచ్ఛరణల మధ్య శ్రీ మహా గణపతి పూజ, స్వస్తి పుణ్యవహచన, పంచాంగవ్య ప్రాసన, ప్రధాన బ్రాహ్మకలశ స్థాపన, శ్రీచక్ర నావర్చన, అగ్ని ప్రతిష్ట, శ్రీ గణపతి, రుద్ర హోమం మహానివేదన, మంత్రాపుష్పం ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ రాజ రాజేశ్వర పీఠాధిపతి అంబికేశ్వర నంద స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిశక్తి షణ్ముఖనంద స్వామి, శ్రీశ్రీశ్రీ కరుణానంద గిరి స్వామి, శ్రీ మాత మహేశ్వరి, శ్రీశ్రీశ్రీ అభినవ కల్యాణ నంద భారతి స్వామి, శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి విచ్చేసి మహా యాగాన్ని నిర్వహించారు. రెండవ రోజు మహా సుదర్శన యాగం, కుంకుమ పూజ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత భక్త జనులతోపాటు త్రిశక్తి మాత స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు, అరవింద్, కోమల మహేష్, మచ్చ విశ్వాస్, మీసాల కృష్ణ, కుమారస్వామి, అమ్మ రాజు, మల్లేశ్వర్ రావు, శంకరయ్య, బంగారి సునీల్ తదితరులున్నారు.

### ఆషాడ మాస గోరింటాకు, గాజుల వేడుక

పెద్దపల్లి, ప్రభాతవార్త



ఆషాడ మాసం సందర్భంగా కటికనపల్లి స్వరూప రవి కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి 10వ వార్డు రంగంపల్లిలో గోరింటాకు, గాజుల వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 400 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఎఎంసి ఛైర్ పర్సన్ ఈర్ల స్వరూప, మాజీ ఎంపిపి సందనవేన సునీత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోదారి మహేందర్, అమిరి శెట్టి సతీష్, వైద్య వెంకన్న, కాంగ్రెస్ నాయకులున్నారు.

### ఎసిపి గజ్జి కృష్ణను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త



పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ తండ్రి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి సోమవారం పరామర్శించారు. ముందుగా పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ తండ్రి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎసిపి జి.కృష్ణను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము తిరుపతి యాదవ్, ప్రభారీ కామని రాజేందర్ ప్రసాద్, బిజెపివైఎం నాయకులు క్షేలేందర్, ప్రధాన కార్యదర్శి కొల్లూరు సంతోష్ తదితరులున్నారు.

### నేడు హైదరాబాద్‌లో జనరల్ బాడీ సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నేడు నిర్వహించడం జరుగుతుందని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సిరిపల్లి కృష్ణ, బక్క దాన్నయ్య, రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అసోసియేషన్‌కు ఎన్నికలుంటాయని తెలిపారు. సభ్యులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ సిఎం తాటికొండ రాజయ్య, మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్, ఎస్సీ అండ్ ఎస్టీ కమిషన్ ఛైర్ పర్సన్ బక్కి వెంకటయ్య వస్తున్నారని తెలిపారు.

### గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా రెడ్డి శ్యాంప్రసాద్ ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త



రామగుండం కార్పొరేషన్ ఏరియా మేదరి సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలల కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చైర్మన్‌గా రెడ్డి శ్యాంప్రసాద్, డిప్యూటీ చైర్మన్‌గా శనిగరపు మల్లేష్, ఇన్‌ఛార్జిలుగా ఎనమనగండ్ల మదనయ్య, సత్రం సంతోష్, సులువ తిరుపతి, ఆర్గనైజర్లుగా పిల్లి చంద్రకళ, పిల్లి బాబు, రాపాల విజయ శ్రీనివాస్, శేర్ల వాసవి, గైని సరోజ, పర్యవేక్షణ ములుమూరి శంకరయ్య, పిల్లి మల్లయ్య, పిల్లి రమేష్, బొల్లం మధు, సుల్వ సుగుణ, బొమ్మిడి ప్రభాకర్, సుల్వ సాయిలు, గైని సూర్యనారాయణ, బొల్లం రాజలింగు, ఆర్గనైజర్లుగా పందిళ్ళ సంతోష్, శనిగరపు రాజన్న, పిల్లి కనకయ్య, బొమ్మిడి సుధాకర్, ఏకుల శంకరయ్య, బొమ్మిడి సమ్మయ్య ఎన్నికైనట్లు రామగుండం కార్పొరేషన్ ఏరియా మేదరి కుల సంఘం అధ్యక్షులు రెడ్డి భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేదరి కుల సంఘం ప్రధాన కార్యదర్శి గైని రాజనర్సు, కోశాధికారి బొమ్మిడి రాజనర్సు, బొమ్మిడి సమ్మయ్య, రెడ్డి శ్రీనివాస్ తదితరులున్నారు.

### మౌళిక సదుపాయాలు కల్పించాలి

*నర్సంపేట, జూలై 21, ప్రభాతవార్త*

అంబేద్కర్‌నగర్, గరీబ్‌బస్తీలకి మౌళిక సదుపాయాలు కల్పించాలని దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ అన్నారు. ఈ సందర్భంగా వారు సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడిసెలు వేసుకొని ఐదు సంవత్సరాలుగా ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ, చలికి తట్టుకొని, క్రిమీ కీటకాలు తట్టుకొని అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటున్న గరీబు వాసులను గుర్తించి వీరికి వెంటనే సౌకర్యం కల్పించాలన్నారు.

### రాష్ట్ర స్థాయి క్రీడలకు కనగర్తి విద్యార్థులు

**అభినందించిన ఎంఈఓ రమేష్**

ఓదెల ప్రభాతవార్త

ఓదెల మండలానికి చెందిన కనగర్తి పాఠశాల విద్యార్థులు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం లో సోమవారం జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలలో ఓదెల మండలంలోని దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగర్తికి చెందిన ఒల్లె అక్షయ్ కార్తి,ముద్దమల్ల అజయ్ కుమార్,దామ రిషి, చరణీ,పిట్టల వర్షిత,కొలిపాక అక్షయదుగురు బాక్సింగ్ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 25,26,27 వ తేదీల లో షేక్పేట హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలో పాల్గొనబోతున్నాట్లు ఎంఈఓ వై రమేష్ ఒక ప్రకటన లో తెలిపారు జిల్లా స్థాయి లో బాక్సింగ్ లో గెలుపొందిన విద్యార్థులను కోచ్ పిడి విష్ణు లను ఎంఈఓ రమేష్ పాఠశాల సిబ్బంది, కనగర్తి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.



# ప్రజా సంక్షేమానికి రాష్ట్ర సర్కార్ కట్టుబడి ఉంది

కొండగట్టు ఉత్సవ సమితి చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,**రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని కొండగట్టు ఆలయ ఉత్సవ సమితి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ మేరకుపల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సాంబయ్యపల్లె, గుమ్లాపూర్ గ్రామాల్లో గ్రామ ఇంచార్జులు కదారి శంకర్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్ గ్రామశాఖ అధ్యక్షులు పెరుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి సహకారంతో 240 కోట్ల రూపాయల నిధులతో మండలంలోని గుమ్లాపూర్, సాంబయ్యపల్లె, కాట్నపల్లి గ్రామాల చెరువులను నింపడంతో పాటు 26 వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులు శరవేగంగా జరుగుతున్నాయని, మండలాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించామన్నారు. రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ డైరెక్టర్లు కొత్తపల్లి నవీన్, చుప్ప



శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ దుంపల మోహన్, మాజీ ఎంపిటిసిలు కట్టెకోల లక్ష్మణ్, గాజంగి రాములు, బీసవేని ఓదెలు, మాజీ సర్పంచ్ మండల లచ్చయ్య, మాజీ ఉపసర్పంచ్ అనిల్, కోలపురి శ్రీకాంత్, కొత్తపల్లి కరుణాకర్, లింగంపల్లి మల్లయ్య, ఆవుల ఐలయ్య, ఉదారం వేణు, పట్టణ అధ్యక్షుడు నిజాంపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు ముద్దం తిరుపతి, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్, మునిగాల చందు, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, కాసు వేణుగోపాల్ రాజు, జాడి రాజు, జక్కుల అనిల్ కుమార్, పత్తిపాక నరేష్, పెరుమాండ్ల రవి, ఈర్ల స్వామి, ఆకుల సురేష్, సత్తు శ్రీనివాస్, గొల్లె సంపత్, కొట్టె చందు, కళ్యాణపు శ్రీనివాస్, బండారి రాజేష్, కూకట్ల రాజేష్, సముద్రాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు...

## ఆంజనేయ దేవాలయంకు పాడి ఉదయ్ నందన్ రెడ్డి భారీ విరాళం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కనపర్తి గ్రామంలో శ్రీ ఆంజనేయ దేవాలయంకు యుప్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి భారీ విరాళం రూ. 1,01,116 (ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయలు) అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొరకు ఆలయ కమిటి సభ్యులు, కనపర్తి గ్రామ ప్రజలందరూ కలిసి పాడి ఉదయ్ నందన్ రెడ్డిని మా గ్రామంలో నూతనంగా ఆంజనేయ స్వామి దేవాలయంను నిర్మిస్తున్నందున దేవాలయ నిర్మాణం కోసం మీ వంతు ఆర్థిక సహాయంగా (విరాళంగా) అందజేయాలని కోరగా తక్షణమే స్పందించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి తన అనుచరులచే దేవాలయ నిర్మాణం కోసం రూ. 1,01,116 భారీ విరాళంను ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ పర్లపెల్లి రమేష్ మాట్లాడుతూ మా గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి కాకుండా గ్రామానికి గతంలో కరోనా సమయంలో కూడా గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేశారని అన్నారు. ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు పాడి ఉదయ్ నందన్ రెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ వారి ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీణవంక మాజీ జెడ్పిటిసి దాసారపు ప్రభాకర్, దేవాలయాల కమిటి సభ్యులు పంజాల రాజు, చేతి యాదగిరి, బండారి సారయ్య, తడిగుప్పుల శ్రీనివాస్, తడి రవి, హనుమండ్ల గోపాల్ రెడ్డి, బోయిని రాజు, వెన్నంపల్లి నారాయణ, మంతెన శ్రీధర్, చిట్టి, దాసారపు లోకేష్, అశోక్, వంశీకృష్ణ, తాళ్లపెల్లి కుమారస్వామి, తోట్ల రాకేష్, కనపర్తి గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జమ్మికుంట పట్టణ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీనివాస్ కు సన్మానం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన ఏబూషి శ్రీనివాస్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మున్నూరు కాపుల ఐక్యతకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఏబూషి శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులకు, మున్నూరు కాపు కుల బాంధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు కులస్తుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఊడుగుల మహేందర్, గాండ్ల సంపత్, బుక్క రవి, ఏబూషి ఓదెలు, సూర రమేష్, సంద మహేందర్, పొనగంటి రాజు, కొండపర్తి ప్రవీణ్, ముకుంద సుధాకర్, ఊడుగుల వేణు, నీరటి సతీష్, ఏబూషి వినయ్ కుమార్, ఆకుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శనిగరంలో శ్రమదాన కార్యక్రమం

కమలాపూర్, ప్రభాత వార్త:



రాగ రైసింగ్ క్లబ్ ఆధ్వర్యంలో వైట్ టిషర్ట్ మూవ్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కమలాపూర్ మండల పరిధిలోని శనిగరం గ్రామంలో కమలాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, వైట్ టీ షర్ట్ ఇనిషియేటివ్ క్లబ్ సభ్యుడు దూడ శ్రీకాంత్ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో గ్రామంలోని బస్టాండ్ కూడలి వద్ద ఉన్న రోడ్లు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో శనిగరం గ్రామానికి చెందిన స్థానిక నాయకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు చురుకుగా పాల్గొన్నారు. వారు శ్రమదానం ద్వారా గ్రామ వాతావరణాన్ని మెరుగు పరచడానికి కృషి చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలందరూ తమ తమ గ్రామాలలో స్వచ్ఛందంగా శ్రమదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఈ రకమైన కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి మాత్రమే కాకుండా ప్రజల మధ్య సానుకూల సంబంధాలను పెంపొందించడానికి, సమాజ సేవా భావనను ప్రోత్సహించడానికి కూడా దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాయకులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



## ఉత్తమ అవార్డు అందుకున్న సింగిల్ విండోపాలకవర్గానికి ఘన సన్మానం

చొప్పదండి, ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం ఉత్తమ సేవా అవార్డు ను అందుకున్న సందర్భంగా సంఘం అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి, వైస్ చైర్మన్ ముద్దం మల్లేశ్, డైరెక్టర్లు గుర్రం ఆనంద్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డిలను విజయనగరం రెడ్డి రైతు సంఘం ఉపాధ్యక్షులు ఉస్కె రాజశేఖర్ రెడ్డి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే చొప్పదండి ప్రాథమిక సహకార సంఘాన్ని అభివృద్ధి చేసి ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలిపిన పాలకవర్గాన్ని అభినందించారు. సంఘం అభివృద్ధికి తోడ్పడుతూ సంఘం లో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి ని అభినందించారు. కార్యక్రమంలో కొమ్ముల హనుమంత రెడ్డి, గుర్రం జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మల్యాల లో మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లి కార్జున ఖర్గే జన్మదిన వేడుకలను సోమవారం మల్యాల లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేకు కత్తిరి వేడుకలు నిర్వహించారు, అంతేకాకుండా రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల హర్షం వ్యక్తిస్తూ సీఎం రేవంత్ రెడ్డి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు పాలభిషేక నిర్వహించారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి ఏఎంసీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి, నాయకులు దారం ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి, మ్యాక లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరం తిరుపతి, ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్, దిండు ప్రవీణ్ , తాటిపాముల జగదీశ్వర్ ,బండి రవి గౌడ్, బాలె శ్రీనివాస్ పాల్గొన్నారు

## పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

మల్యాల, ప్రభాతవార్త

మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి ఉండాలని మల్యాల సిఐ నీలం రవి అన్నారు, యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ లో భాగంగా మల్యాల పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని మల్యాల, పెగడపల్లి, కొడిమ్యాల మండలాలకు చెందిన క్రీడాకారులకు వాలీబాల్ పోటీలను నిర్వహించారు, చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని,ముఖ్యంగా డ్రగ్స్ నిర్మూలనకు అవగాహన కల్పించడమే కాకుండా నిర్మూలనకై విస్తృతంగా ప్రచారం జరిపి యువత తమ కర్తవ్యం గా భావించి పోలీసులకు సహకరించాలన్నారు, కార్యక్రమంలో మల్యాల, కొడిమ్యాల ఎస్సైలు నరేష్ కుమార్, సందీప్, స్థానిక నాయకులు పాల్గొన్నారు,

# ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో అర్హులైన 11 మంది లబ్ధదారులకు 4 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు గొప్ప వరమని రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని అన్నారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్‌ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. గ్రామస్తులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే త్వరలోనే తీర్చే ప్రయత్నాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ చిలుకల తిరుపతి, కాంగ్రెస్ రుద్రంగి గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రబలత, మాజీ జెడటిసి గట్ల మీనయ్య, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తర్రె మనోహర్, ఎర్రం గంగా నర్సయ్య, సూర యాదయ్య, గండి నారాయణ, పల్లి గంగాధర్, ఎర్రం అరవింద్, కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## ఎమ్మెల్యేను కోరిన ఉపాధ్యాయ సంఘం నాయకులు

చందుర్తి జులై 21 ప్రభాతవార్త

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు సోమవారం వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు,జిల్లాలో ఇటీవల జరిగిన వర్క్ అడ్జస్ట్మెంట్ గత నెలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రకారం చేయడం జరిగిందని దీని వల్ల ఉపాధ్యాయులు ఇబ్బంది కి గురవుతున్నారని ప్రస్తుత విద్యార్థుల సంఖ్య ప్రకారం ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని కోరారు.పాఠశాలలో మోలిక వసతులు కల్పించాలని,ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్స్ వర్కింగ్ పర్సన్ కి జీతాలు పెండింగ్ లో ఉన్నందువల్ల ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వేతనాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి టి ఎఫ్ జిల్లా



శాఖ అధ్యక్షులు అవురం సుధాకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి, స్టేట్ కౌన్సిలర్ దొంతుల శ్రీహరి, జిల్లా కౌన్సిలర్లు గడప రఘుపతిరావు,గుండ బోయిన శ్రీనివాస్, నిజానపు పర్శరాములు, దశరథం ,సంఘం బాధ్యులు మెట్ట మహేష్ ,వెంగలి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, మల్లేశం, బానోతు రాజు, ఈగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శుక్రవారం నుంచి శ్రావణమాస వేడుకలు

## - నెల రోజులపాటు రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.



శ్రావణమాసం శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. శ్రావణ మాసం నెల మొత్తం రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి, మంగళ గౌరీ పూజలను చేసుకుంటారు. నెల రోజుల పాటు ఉపవాసాలు ఉంటూ దేవుని స్మరణలో ఉంటారు. శ్రావణమాసంలో నాలుగు సోమవారాలలో ఆలయంలో స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పరివార దేవతార్చనలు, సదస్యం గావిస్తారు. ప్రతి సోమవారం కల్యాణ మండపంలో స్థానాచార్యుల నేతృత్వంలో వైభవంగా మహాలింగార్చన చేస్తారు. మూడవ సోమవారం రాజన్న అనుబంధాలయమైన బీమేశ్వరాలయంలో మహాలింగార్చన నిర్వహిస్తారు. నాలుగు శుక్రవారాలు ఆలయంలో రాజరాజేశ్వరీ దేవికి చతుర్ షష్టి ఉపచారాలతో విశేష పూజలు జరుగుతాయి. మహాలక్ష్మి ఆలయంలో శాడోపచార పూజలు నిర్వహిస్తారు. గోకులాష్టమి రోజున అన్ని వైష్ణవాలయాలలో పంచోపనిషత్ ద్వారా అభిషేకం, అర్చనలు జరుపుతారు. ప్రదోషకాలమున బీమేశ్వం స్వామి ఆలయం నందు మహాపూజ స్వామివారి కల్యాణ మండపంలో ఉట్టి కొట్టి డొలోత్సవం నిర్వహిస్తారు. పూర్ణాహుతి రుద్రయాగం మహాలింగ్బాన కార్యక్రమంతో శ్రావణ మాస ఉత్సవాలు ముగుస్తాయి. ఈ మాసంలో రాజన్న ఆలయానికి వచ్చే భక్తుల రద్దీ అధికంగా ఉండే నేపథ్యంలో అభిషేక, అన్న పూజ, ఇతర ఆర్థిక సేవల సమయాల్లో మార్పులు చేశారు. భక్తులు సహకరించాలని ఆలయ అధికారులు కోరారు.

# రాజన్న చెంత భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చెంత భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్యకల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. 10వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఫోటో గ్రాఫర్ కుటుంబానికి పరామర్శ

నెక్కొండ, జులై 21, ప్రభాతవార్త

నెక్కొండ మండలంలోని పావని ఫోటో స్టూడియో సీనియర్ ఫోటో గ్రాఫర్ తాటిపాముల వెంకటేశ్వర్లు కుమారుడు విష్ణవర్ధన్ ఇటీవల మృతిచెందగా నెక్కొండ మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ వారి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. ఈ పరామర్శలో కూడికాల రఘువీర్, పసునూరి సూర్యనారాయణ, మధు, శేఖర్, సతీష్, సుమన్, రాము, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన దాసరి భూమేష్,మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి,డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, తర్రే లింగం మండల ఉపాధ్యక్షుడు తర్రే మనోహర్, బిసి మండల అధ్యక్షుడు గండి నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు సామా మోహన్ రెడ్డి,ఎర్రం నరసయ్య, పిడుగు లచ్చిరెడ్డి, పల్లి గంగాధర్,దయ్యాల శ్రీనివాస్, గుగ్గిళ్ళ వెంకటేష్, సూర యాదయ్య,దాసరి గంగరాజం, ముదిరాజ్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

*వార్త కథనానికి స్పందన*

## ఎన్గల్ గ్రామంలో రహదారికి మరమ్మత్తులు

చందుర్తి జులై 21 ప్రభాతవార్త



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో కల్వర్టు వద్ద రహదారి వర్షానికి కొట్టుక పోగా గ్రామానికి బస్సు సౌకర్యం నిలిచి పోవడంతో ప్రమాదపు అంచున ఎన్గల్ రహ దారి పట్టించుకోని అధికారులు... ఇబ్బందులు ఎదుర్కొం టున్న ప్రజలు... అనే వార్త కథనం వార్త దినపత్రిక కరీంనగర్ ఎడిషన్‌లో ఈ నెల 16వ తేదీన ప్రచురణ కాగా స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు రహదారికి మరమ్మత్తులు చేపట్టారు, రహదారి విషయం స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దృష్టికి వెళ్లడంతో స్పందించి వెంటనే మరమ్మ తులు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు, దీంతో ఆర్ అండ్ బి డిఈ వరప్రసాద్, ఏఈ నవ్య శ్రీ యుద్ధ



ప్రాతిపదికన రహదారి మరమ్మతులకు చర్యలు చేపట్టారు, ఆర్ అండ్ బి అధికారులు సోమవారం గ్రామాన్ని సందర్శించి రహదారి మరమ్మత్తుల కోసం అంచనాలు వేశారు, వెంటనే సాయంత్రం పనులను ప్రారంభించారు, ఒకటి రెండు రోజుల్లో మరమ్మత్తు పనులు పూర్తవుతాయని గుత్తేదారు శ్రీనివాసరెడ్డి తెలిపారు, ప్రమాదకరంగా మారిన ఎన్గల్ రహదారి మరమ్మతుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, వార్తాపత్రికకు గ్రామస్తుల కృతజ్ఞతలు తెలిపారు.

మంథని వార్త

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి తెలిస్తే వెంటనే సమాచారం అందించండి

### గోదావరిఖని వన్ టౌన్

### ఇన్స్పెక్టర్‌లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్‌లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ అన్నారు. గోదావరిఖని వన్‌టౌన్ పరిధిలోని ఇంద్ర నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను సోమవారం నిర్వహించారు. కాలనీలోని ఇండ్లల్లో సోదాలు నిర్వహించారు. సోదాలలో సరిగ్గా పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి జరిమానాను విధించడం జరిగిందన్నారు. అనంతరం అక్కడి స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఇతర రాష్ట్రాల, ప్రాంతాల నుండి వచ్చి కూలి పని చేసేవారు ఎక్కువ మంది ఈప్రాంతం లోనే నివాసం ఉంటున్నారని, కిరాయికి ఇండ్లు ఇచ్చే వారు వారి పూర్తి వివరాలు, ఎక్కడ నుండి వచ్చారు, గతంలో ఎక్కడ ఉన్నారు, వారి కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ వివరాలు తెలుసుకోవాలని అన్నారు. కొంతమంది మద్యం, గంజాయి వంటికి అలవాటు పడి, మీ ప్రాంతం యువత ను చెడు అలవాట్లకు బానిసలుగా మార్చే అవకాశం కలదని తెలిపారు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వారితో పాటు గంజాయి అమ్మే వారిపై మరియు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత, ప్రజలు మీమీ చుట్టుపక్కల గానీ, మీ కాలనీలో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



బచ్చన్నపేట, జూలై 21 ప్రభాతవార్త :
ఆగస్టు 3న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఉద్యమసంస్థ ఎరుకల హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జనగాం జిల్లాలోని ఎరుకలజాతి విద్యార్థులకు, ఉద్యోగస్తులకు వృత్తిదారులకు ప్రజలకు మండల అధ్యక్షుడు కూరాకుల రవి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలొని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కరపత్రం ఆవిష్కరణ, క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఇందులో భాగంగా ఎరుకలజాతి ఉద్యమ నేతలు సుదీర్ఘకాలం నుంచి ఎరుకల జాతి ప్రజల హక్కుల సాధనకోసం పని చేస్తున్న సంఘ నాయకులు, మండలనాయకులు, జిల్లా నాయకులు, కుల పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కూరాకుల రవి మాట్లాడుతూ 1997, ఆగస్టు 3 ఎరుకల జాతిచరిత్రలో ఒకనూతన అధ్యాయం ప్రారంభమైందని ఎరుకల జాతికి స్వీయ గౌరవాన్ని తీసుకురావడంలో ఎరుకల హక్కుల పోరాట సమితి పాత్ర ఎరుకల జాతి మరువలేనిదని, ఎరుకలజాతి ప్రజలకు విద్యా, ఉద్యోగ, సంక్షేమ, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాలలో జరుగుతున్న సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా సామాజిక న్యాయంకోసం పోరాడుతున్న సంఘం ఒక్క ఎరుకల హక్కుల పోరాట సమితి సంఘమేనని జనగాం జిల్లా ఎరుకల జాతి ప్రజలందరికీ తెలుసునన్నారు. ఈ క్రమంలోనే 28సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ నేపథ్యాన్ని సమీక్షించుకొని 29వ సంవత్సరములో అడుగుపెడుతున్న తరుణంలో భవిష్యత్తు ఎరుకల జాతి ఉద్యమ ప్రకటన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల హక్కుల పోరాట సమితి, ఎరుకల ఉద్యోగ సమైక్య ఉద్యమ నేతలు జిల్లా నాయకులు కూరాకుల సుభాష్, కూరాకుల మంగయ్య, బోలుగుల లక్ష్మణ్, రాయపురం రవి, మండల నాయకుల మానుపాటి యాదగిరి, కూరాకుల ఉప్పలయ్య, కూరాకుల వినయ్, బోలుగుల సూర్య తదితరులు పాల్గొన్నారు.

# గంధమల్ల రిజర్వాయర్ సామర్థం పెంచాలి



రాజాపేట, జూలై 21 ప్రభాతవార్త
గంధమల్ల రిజర్వాయర్ సామర్థం పెంచాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య,సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం లు డిమాండ్ చేశారు. సోమవారం రాజాపేటలో సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సమావేశం ఎండి దస్తగిరి అధ్యక్షతన జరుగగా వారు పాల్గొని మాట్లాడారు. నాలుగు టిఎంసిలుగా ఉన్న సామర్థ్యాన్ని ఐదు టిఎంసీలుగా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. 29వ తారీకు వలిగొండలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యలను పార్టీ కార్యకర్తలు కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచిగా అన్ని గ్రామాలలో సిపిఐ పోటీకి ఉంటుందన్నారు. గంధ మాల రిజర్వాయర్ ను పూర్తి చేసి అన్ని గ్రామాల చెర్వులు నింపాలని అన్నారు.

## ఇంటర్ ఎంఎల్‌టీలో అడ్మిషన్లకు అవకాశం..



రఘునాథపల్లి, జూలై 21 ప్రభాతవార్త :
రఘునాథపల్లి మండలం ఖిలాషాపూరం కేజీబివి స్కూల్ ఇంటర్మీడియట్ (ఎంఎల్‌టీ) కోర్సులో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ జి.హేమలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎల్‌టీ కోర్సులో 20సీట్లకు అవకాశం ఉందని, ఆసక్తిగల బాలిక విద్యార్థినీలు ఈనెల 22న (మంగళవారం) స్పాట్ అడ్మిషన్లను పొందాలని సూచించారు. పూర్తి వివరాలకు 9666930586 నెంబరు సంప్రదించాలని ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

## టీయూడబ్ల్యూజే ఎథిక్స్ కమిటీ జిల్లా కన్వీనర్ గా పోతరాజు



మంథని ప్రభాతవార్త
తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజేఐజేయూ) పెద్దపల్లి జిల్లా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా మంథని కి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పోతరాజు సమ్మయ్యను నియమిస్తూ టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు మల్లావర్జుల వంశీ, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ కుమార్ లు సోమవారం ప్రకటించారు. జిల్లా కోకన్వీనర్లుగా కేవస్ వాసు, సిపెల్లి రాజేశం, మేకల మల్లేశం పందిళ్ల శాంసుందర్ లను నియమించారు. ఈ సందర్భంగా పోతరాజు సమ్మయ్య మాట్లాడుతూ.. జర్నలిజాన్ని, జిల్లా యూనియన్ ను బలోపేతం చేయడంతో పాటు సభ్యుల సంక్షేమం, అభివృద్ధి కోసం జిల్లా, రాష్ట్ర నాయకత్వంతో కలిసి కృషి చేస్తామన్నారు. యూనియన్ లో తన కృషిని గుర్తించి జిల్లా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా నియమించినందుకు ఐజేయు ఈసీ మెంబర్ నగునూరి శేఖర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్, జిల్లా యూనియన్ అధ్యక్షుడు మల్లావర్జుల వంశీ, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ కుమార్, జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పోతరాజు సమ్మయ్య నియామకం పట్ల జిల్లా ఉపాధ్యక్షుడు కొమురోజు చంద్రమోహన్ , జిల్లా కోశాధికారి తగరం రాజు, ఈసీ మెంబర్ లక్కాకుల నాగరాజు,మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుమార్ తో పాటు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు


## గొర్రెల కాపరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి




మంథని రూరల్ ప్రభాతవార్త
మంథని మండలంలోని సిరిపురం గ్రామంలో పిడుగు పాటు తో 30 గొర్రెలను కోల్పోయిన గొర్రెల కాపరి పుట్ట పోచయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మంథని మండల యాదవ సంఘం అధ్యక్షుడు పర్వవేనా మోహన్ యాదవ్ కోరారు. సోమవారం చిల్లపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరిపుట్ట పోచయ్య సిరిపురం దగ్గర గోదావరి ఒడ్డుకు గొర్రెను మేపడానికి వెళ్లగా సాయంత్రం 5 గంటల సమయం లో ఒకే సారి పెద్ద శబ్దంతో గొర్ల మంద పైన పిడుగు పడటంతో 30 గోర్లు అక్కడికి అక్కడే మృతి చెందాయని అక్కడే ఉన్న గొర్ల కాపరి పుట్ట పోచయ్య అదృష్టవశాత్తు బతికి బయట పడ్డాడని ఆయన అన్నారు. స్పృహ కొలిపోయారు. పిడుగు పాటుకు గురై 30 గొర్రె ల మృతితో దాదాపు రూ. 3 లక్షల పైగ నష్టం జరిగిందని, ఆ గొర్రెల కాపరి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకొని నష్టం పరిహారం చెల్లించాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈ సంఘటనను రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామ న్నారు.

## బొక్కల వాగు వాగు కలుషిత నీటిలో చేపలు మృతి

మంథని ప్రభాతవార్త



మంథని పట్టణ శివారులోని బొక్కల వాగు చెక్ డ్యామ్ నీరు కలుషితమై చేపలు మృత్యువాత పడ్డ సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మంథని మున్సిపల్ పరిధిలోని కలుషిత నీరంతా బొక్కల వాగు చెక్ డ్యామ్ లో కలవడంతో బొక్కల వాగులో ఉన్నటువంటి చేపలు ఒక్కసారిగా మృత్యువాత పడ్డాయి.



రైస్ మిల్లుల్లో నుండి వచ్చిన కలుషిత నీరుతో పాటు సింగరేణి కలుషితనీరు బొక్కల వాగులో చేయడంతో భారీ ఎత్తున చేపలు మృత్యువాత పడటంతో మత్స్యకారులు, గంగపుత్ర, ముదిరాజ్ కుల సంఘం నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# భూపాలపల్లిలో జర్నలిస్టుల ధర్నా, రాస్తారోకో

**దుర్భాషలాడిన ఎమ్మెల్యే తీరును**

**ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన**

**క్షమాపణ చెప్పాలని**

**జర్నలిస్టుల డిమాండ్**

*భూపాలపల్లి, జూలై 21, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. విలేకరులనుద్దేశించి దుర్భాషలాడిన ఎమ్మెల్యే తీరును ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. వెంటనే ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముందు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విలేకరుల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జర్నలిస్టులందరు ఏకమై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని తగు నిర్ణయాలను ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ మేరకు జిల్లాలో జరిగిన మంత్రుల పర్యటన కార్యక్రమాలను ముకుమ్మడిగా బహిష్కరించారు. ఎమ్మెల్యే అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తూ స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ విలేకరులను ఉద్దేశించి అసభ్యకరంగా మాట్లాడిన స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ధర్నా సందర్భంగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో స్థానిక సిఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తిలు చేరుకొని విలేకరులకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గణప సముద్రం సరస్సు వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యం

*గణపురం జూలై 21 ప్రభాత వార్త*





మండల కేంద్రంలోని గణప సముద్రం సరస్సు వద్ద సోమవారం కుళ్ళిన మృతదేహం లభ్యమైంది. గత రెండు రోజులుగా దుర్గంధం వస్తుండడంతో స్థానికులు గణపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతిచెందిన వ్యక్తి సుమారు 34 ఏళ్ల వయస్సు ఉంటుందని ఎలాంటి వివరాలు తెలియలేదని కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అశోక్ తెలిపారు. చెట్ల మధ్యలో ఉన్న మృతదేహాన్ని స్థానికుల సాయంతో బయటకు తీసే ప్రయత్నం చేశారు.

## జర్నలిస్టులకు బే షరతు గా ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

*గణపురం జూలై 21 ప్రభాతవార్త*



జర్నలిస్టులను అవమానకరంగా మాట్లాడిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెంటనే క్షమాపణ చెప్పాలని బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి గణపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ ఆదివారం మంత్రుల రాక సందర్భంగా భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జర్నలిస్టులను ఉద్దేశించి ఏం రాస్తారో రాసుకోండి అని ఏం పీకలేరని మాట్లాడడం దారుణం అన్నారు. జర్నలిస్టుల పట్లఅనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే వెంటనే క్షమాపణ చెప్పాలని మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి గణపురం మాజీ పిఎస్ సిఎస్ చైర్మన్ పో రెడ్డి పూర్ణచందర్ రెడ్డి లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా అన్నారు.

## యువతకు ఉపాధి కల్పనలో అండగా ప్రభుత్వం

*భూపాలపల్లి, జూలై 21, ప్రభాతవార్త*



యువతకు ఉపాధి కల్పనలో అండగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృత్తి శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, టాస్క్ సీఈఓ శ్రీకాంత్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఎంబీఏ తదితర ఉన్నత విద్యనభ్యసించిన నిరుద్యోగ యువతకు స్కిల్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి జిల్లా యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన యువతకు బహుళ జాతి సంస్థలు ప్రాధాన్యత ఇస్తున్నాయని, టాస్క్ ద్వారా 50 పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు సింగరేణి, విద్యుత్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, యువతలో నైపుణ్యాలను వెలికితీసేందుకు, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వృత్తి శిక్షణా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కేంద్రాలు యువత తమపై తాము ఆధారపడేలా చేయడం లక్ష్యంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. అలాగే, శిక్షణా కేంద్రంలో ఫాకల్టీ ఉత్తమంగా ఉండేలా చూసుకోవాలని, కేవలం నామమాత్రంగా కాకుండా ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కేంద్రాన్ని ఉత్తమ శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. సింగరేణి, జెన్కో వంటి ప్రాంతాలలో ఉపాధి అవకాశాల కోసం నిరుద్యోగ యువతకు ఈ కేంద్రాలు ఉపాధి కల్పన వేదికగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని భాస్కర గడ్డలో రెండు పడక గదుల ఇళ్ళు మంజూరు అయిన లబ్ధిదారులకు నూతన బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## టి.యు.ఎఫ్.ఐ.డి.సి పనుల్లో నిబంధనల ఉల్లంఘ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



టెండర్లు వేయకుండానే పట్టణంలో అభివృద్ధి పనులు చేయడం పట్ల మాజీ మంత్రి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు సోమవారం ఫిర్యాదు చేశారుజగిత్యాల మున్సి పాలిటీ పరిధిలో టి.యు. ఎఫ్. ఐ.డి.సి.III నిధులచే చేపట్టబడే నిర్మాణ పనులను మున్సిపల్ పరిధిలో గల వివిధ వార్డ్ లలో చేపట్టబడే పనులన్ని విడిగా టెండర్ ప్రక్రియ చేపట్ట కుండ కేవలం ఒక ప్యాకేజ్ మా త్రమే రూపొందించి అందులో దాదాపు 85 శాతం ప్యాకేజ్ సిమెంట్ ఇన్వాల్వ్ కన్స్ట్రక్షన్ పనుల అంచనాలతో ఉండగా మిగిలిన 15 శాతం కూడా గ్రౌండ్ లో ఇంతవరకు ఉన్నటువంటి సిమెంట్ రోడ్స్ పై బి.టి. రోడ్లు లుగా మార్పు చేస్తూ అంచనాలు రూపొందించటముతో ఈ ప్యాకేజ్ టెండర్ లలో బి.టి .పనులు కేవలం 15శాతం మాత్రమే కలిగి ఉన్నప్పటికి ప్యాకేజ్ టెండర్ లలో హాట్ మిక్స్ ప్లాంట్, మిక్స్ ప్లాంట్ తో కలిగిన బి.టి . ప్లాంట్ ఉన్నవారు మాత్రమే పాటిస్పేట్ అయ్యేవిధంగా కండిషన్స్ రూపొందించటముతో స్థానికులకు ఎవరికి కూడా అవకాశము లభించకుండ కేవలం స్పెషల్ గ్రేడ్ కాంట్రాక్టర్స్ పాల్గొనే అవకాశం పొందుపరుస్తుండటముతో గతంలో కూడా ఈ విషయాలను విడిగా టెండర్ లు చేపట్ట కలిగినచో స్థానికులకు అవకాశాలు మెరుగవునని పేర్కొంటూ మీ దృష్టికి డిపార్ట్మెంట్ ఈ.ఎన్. సి దృష్టికి కూడా తీసుకురావటం జరిగింది అయినప్పటికీ ఇంజనీర్ ఇన్‌చీఫ్ పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజనీర్ మా సూచనలను పరిగణలోకి తీసుకోకుండ ఈ టి.యు. ఎఫ్.ఐ.డి.సి.III కి చెందిన దాదాపు రూ.15 కోట్లకు పైగా నిధులచే చేపట్టబడే పనులన్ని ఒకే ప్యాకేజ్ గా టెండర్ ప్రక్రియ చేపట్టారు ఈ టెండర్ ప్రక్రియ ఫార్మాలిటీస్ పూర్తికాక పూర్వమే గౌరీ శంకర్ ఇన్ఫ్రా ఇండియా లిమిటెడ్ కాంట్రాక్టర్ పై ఆన్లైన్ బిడ్ బి. టి ప్లాంట్ సంబంధించిన వివరాలు సంబంధిత ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ సర్టిఫికేషన్ ఏవి తెలపకుండా టెండర్ అగ్రిమెంట్ గాని వర్క్ అగ్రిమెంట్ గాని లేకుండా స్థానికంగా పనులు చేపట్టబడటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది అని వాస్తవానికి ఏ టెండర్ ప్రక్రియ అయినప్పటికి లోవెస్ట్ బిడ్డర్ ను గుర్తించటముతోపాటు అట్టి డిపార్ట్మెంట్ ప్రకారం బిడ్డర్ పార్టిసిపెంట్స్ అగ్రిమెంట్ పూర్తి చేసిన తర్వాత టెండర్ అగ్రిమెంట్ లో పేర్కొన్న డీటెయిల్స్ అంచనాలు ఐటమ్స్ కాంపోనెంట్ స్ అన్నీ కూడా మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆదేశాలు సూచనలు మార్కౌట్ అనంతరం పనులు చేపట్టడం విధివిధానమని కానీ టి యు ఎఫ్ ఐ డి సి III పనుల టెండర్ ప్యాకేజ్ గా రూపొందించి ఏకపక్షంగా టెండర్ ప్రక్రియ చేపట్టబడటమే కాకుండ టెండర్ ఫార్మాలిటీస్ కంక్లూడెడ్ కాకుండానే ఏ విధమైన అగ్రిమెంట్ కూడా డిపార్ట్మెంట్ తో కుదుర్చుకోకుండానే టెండర్ బిడ్ ఆన్లైన్ లో బీటీ ప్లాంట్ అగ్రిమెంట్లో ఇంజనీరింగ్ సర్టిఫికేషన్ వివరాలు ఏవి పేర్కొన్నప్పటికీ వర్క్ ఆర్డర్ జారి కాకుండానే సదరు కాంట్రాక్టర్ జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో దాదాపు పది వార్డులు 6, 8 ,13, 21, 22 ,31 ,32, 39 ,40 లలో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా డిపార్ట్మెంట్ అబ్జర్వేషన్ లేకుండా సాండ్వినియోగానికి బదులు డస్ట్ తో పనులు చేపట్టడం కాంట్రాక్టర్ యొక్క ఆదిపత్యం కనబడుతుంది అని ఈ విధంగా కాంట్రాక్టర్ అగ్రిమెంట్ చేపట్టకుండా ఒకవేళ వర్క్ ఆర్డర్ లేకుండానే డిపార్ట్మెంట్ మార్కౌట్ ఇచ్చినచో అట్టి మార్కౌట్ ఏ నిబంధనలకు అనుగుణంగా మార్క్ అవుట్ ఇవ్వడం జరిగిందని లేనిచో మార్కౌట్ లేకుండా డిపార్ట్మెంట్ పర్యవేక్షణ లేకుండా పనులు చేపట్టబడినటువంటి సదరు కాంట్రాక్టర్ పై డిపార్ట్మెంట్ పరంగా చర్యలు తీసుకుంటూ భవిష్యత్తులో ఈ విధంగా ఏ కాంట్రాక్టర్ కూడా డిపార్ట్మెంట్ నియమ నిబంధనలు ఉల్లంఘించకుండా మార్గదర్శకంగా ఉండే విధంగా కాంటాక్ట్ టెండర్ ప్రక్రియ రద్దుచేస్తూ ఫ్రెష్ టెండర్ ప్రక్రియ చేపట్టుటకు చర్యలు తీసుకుంటూ బాధ్యులైనటువంటి అధికారులపై కూడా చర్యలు తీసుకోగలరు అని కోరారు

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన బిఆర్ఎస్ అధికార ప్రతినిధి

*చెన్నారావుపేట, జులై 21, ప్రభాతవార్త*

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణచైతన్యరెడ్డి సోమవారం కలిశారు. ఇటీవలే కృష్ణచైతన్యరెడ్డి అధికార ప్రతినిధిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞత తెలిపారు. తనపై నమ్మకంతో అధికార ప్రతినిధిగా ఇవ్వడం సంతోషమని అదేనమ్మకంతో అందరి సహకారం సమన్వయంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కృష్ణచైతన్యరెడ్డి పేర్కొన్నారు.

# అధికారులకు కనిపించని గుంతల రోడ్లు

- ప్రధాన మార్గంలో వంతెన రోడ్లు గుంతల మయం
- నిత్యం వందలాది వాహనారాకపోకలు
- ప్రమాద గుంతలపై పట్టింపులేని అధికార యంత్రాంగం

మల్యాల, ప్రభాతవార్త

నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో బిజీగా ఉండే రోడ్లపై ప్రమాదకర గుంతలు ఏర్పడి వాహా వాహానదారులకు చుక్కలు చూపిస్తున్నాయి, అనునిత్యం ఈ రోడ్ల పైనే ఉన్నతాధికారులు కూడా







నదారులు ప్రమాదాలకు గురవుతున్నా అధికార యంత్రాంగం మాత్రం గుంతల పట్ల కన్నెత్తి చూడకపోవడం పై వాహన చోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ముఖ్యంగా కరీంనగర్ జగిత్యాల కు వెళ్ళే ప్రధాన మార్గంలోని రాజారం ఎస్సారెస్పీ వంతెన వద్ద రోడ్డుపై గుంతలు ప్రమాదకరంగా నెలకొన్నాయి, ముందే శిథిలావస్థకు చేరుకున్న ఇరుకైన వంతెన ఆపై నిత్యం నిజామాబాద్ నుండి వరంగల్ కు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో ఈ వంతనపై నుండి ఎన్నో ద్విచక్ర వాహనాలతో పాటు భారీ వాహనాలు వెళుతుంటాయి,వంతెరోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి, ఈ గుంతల వల్ల ఈ రహదారిపై వెళ్లే వాహనదారులు ఎన్నో ప్రమాదాలకు గురవుతున్నారు, ద్విచక్ర వాహనంపై వెళ్లే వ్యక్తులు సడెన్ గుంత రావడంతో అదుపుతప్పి పడిపోతున్నారు, అంతేకాకుండా వర్షాలకు గుంతలో నీటితో నిండి పోవడం వల్ల ముందు వెళ్తున్న వాహనదారులు బ్రేక్ వేయడం వెనకాల వస్తున్న వాహనదారులు ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు, అంతేకాకుండా ఇదే దారిలోని నూకపల్లి వారదా కాలవ బ్రిడ్జి వద్ద కూడా రోడ్డు పై ప్రమాదకరమైన భారీ గుంత ఏర్పడడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి, మల్యాల క్రాస్ రోడ్ వద్ద గల వరద కాలువ బ్రిడ్జి వద్ద కూడా అనేక గుంతలు ఏర్పాటు కాకుండా ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు, ఈ వంతెన వద్ద అనేకసార్లు గుంతలను స్థానిక ఆటో డ్రైవర్లు, పోలీసులు స్వచ్ఛందంగా మట్టి నింపి మరమ్మతు చేసి నప్పటికీ వర్షాలకు మళ్ళీ గుంతలు ఏర్పడి వెళ్తున్నప్పటికీ వీటి మరమ్మతు పట్ల పట్టించుకోకపోవడం ప్రమాదాల పట్ల వాహా నదారుల ప్రాణాల కనీసం విలువ లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు, అంతేకాకుండామల్యాల పెగడపల్లి తారురోడ్డు నిర్మాణం కై రెండేళ్ల క్రితం పనులు చేపట్టి అర్ధంతరంగా నిలిచిపోవడం వల్ల, పాత రోడ్డును తొలగించి కొత్త సమస్యలు కొనుక్కున్నట్లు అయిందని ప్రజలు విమర్శిస్తున్నారు, మల్యాల బ్లాక్ బైపాస్ రోడ్డు మానాల వరకు కంకర తేలిన రోడ్డుపై ప్రయాణం నరకంగా మారింది, రోడ్డుపై దుమ్ము ధూళి కంకర తో వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారు, రోడ్డు నిర్మాణం పనులు నిధులు లేక నిలిచిపోయినట్టు తెలిసింది, అయితే ఈ రోడ్డు వెళ్లే దారిలో ఇరువైపులా ఉన్న ఇండ్ల లోకి నిత్యం దుమ్ము దూళి చలో రేగడమే కాకుండా కంకర రాళ్లు ఇళ్లలోకి వచ్చి ఎగిసి పడుతున్నాయి, రోడ్డు మార్గంలో ఒక వాహనం వెళితే వెనకాల వాహనం కు దారి కనిపించని విధంగా దుమ్ము లేవడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు, ఈ రోడ్డు పనులు వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస ఆధ్వర్యంలో స్థానికులు వినతిపత్రం ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఎటువంటి కదలికలు లేకపోవడం గమనార్హం,

# ఆలయ అభివృద్ధి కోసం
# కలిసికట్టుగా కృషి చేద్దాం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త



భక్తుల సౌకర్యం కోసం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అభివృద్ధి కోసం కలిసికట్టుగా కృషి చేద్దామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు .ఆలయ అభివృద్ధి పనులపై దేవదాయశాఖ ప్రధాన కార్యాలయానికి చెందిన అధికారులు, స్థానిక ఆలయ అధికారులు, పాలకవర్గ సభ్యులతో సోమవారం మంత్రి లక్ష్మణ్ కుమార్ సమావేశమయ్యారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా మాస్టర్ ప్లాన్ అమలు చేయడం,శ్రీ ఉగ్ర నరసింహా స్వామి దేవాలయం పునః నిర్మాణం కోసం , గోదావరి తీరాన భక్తులకు సౌకర్యం కోసం తీసుకోవాల్సిన ఏర్పాట్లు తదితర అభివృద్ధి పనులపై ఇంజనీర్లు, అధికారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన అనుమతులు, నిధుల మంజూరు గురించి అవసరమయ్యే చర్యలు తీసుకుంటామని, భక్తుల సౌకర్యం కోసం రాజీ పడకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ స్థపతి వల్లి నాయగం, ఎస్ ఈ ఓం ప్రకాష్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయం ప్రధాన కార్యాలయం అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

- పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే 83 వ జన్మదిన



వేడుకలను గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో ని మార్కెట్ యార్డు లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఖర్గే కాంగ్రెస్ పార్టీకి జాతీఅధ్యక్షుడు కావడం మామూలు విషయం కాదని పట్టుదల ప్రజాసేవకు ఎంతో నిదర్శనం అన్నారు. ఆయన అనగారిన వర్గానికి చెందినవారు కావటం ఆయన ఎదుగుదలకు నిదర్శనమని అన్నగారిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.దేశ రాజకీయాల్లో గొప్ప నాయకుడని సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడుతున్న ఆయన నాయకత్వం ప్రతి కార్యకర్తకు ప్రేరణ" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బీమా సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్, సరసాని తిరుపతిరెడ్డి,రెవెల్ల సత్యనారాయణ గౌడ్,మాజీ ఎంపిటిసి దాసరి తిరుపతి గౌడ్, మాజి ఉపసర్పంచ్ కస్తూరి హరికిరణ్,ఏ ఏం సి డైరెక్టర్లు కట్ట లక్ష్మణరావు, చాడ సత్తయ్య, కొక్కుల జలంధర్, కొమురయ్య,నాయకులు రాపల్లి గంగన్న, కాసారపు ప్రవీణ్ గౌడ్, తడకొండ విజయ్, చిర్ర దిలీప్,సుమన్ గౌడ్, బుచ్చిరెడ్డి, మహేష్, విజయ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- జిల్లాలో మొత్తం 14 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీ
- సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త





అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట రైతు వేదికలో వార్డులకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను సోమవారం పంపిణీ చేశారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలోని అర్హులైన 2610 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే ఇప్పటికే ఉన్న కార్డుల్లో మొత్తం 4527 మందిని అదనంగా చేర్చామని వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 21 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అవుతున్నాయని తెలిపారు.అన్నిటికి కీలకం..... రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని, ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, గుర్తింపు కోసం కూడా ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.జిల్లాలో నూతనంగా 14 వేల లబ్ధిదారులకు రేషన్!! అందించేందుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప , సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఎం సివిల్ సప్లై రజిత, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.